RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



01 మార్చ్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:232

# రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో

## తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుంది ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి






**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు. దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్–బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని కోరారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్– 2025 ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్ , అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కీలక అంశాలను ప్రస్తావించారు..

"తెలంగాణ రాష్ట్రం.. ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిథాని, హెచ్ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్–బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ కోరాం. "హైదరాబాద్–బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. హైదరాబాద్–బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తాం.

దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది. ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగ "పడతాయి" అని ముఖ్యమంత్రి తెలిపారు.

## మార్క్ చూపించిన మీనాక్షి



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 28** డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు.టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.కాగా, తమ పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవని మీనాక్షి నటరాజన్ చెప్పారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయనీ,అందరి అభిప్రాయాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అటు మీనాక్షి రాకపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. ప్రభుత్వాన్ని, పార్టీని మీనాక్షి నటరాజన్ సమన్వయం చేస్తారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు.పార్టీలో ఇప్పటి వరకూ జరిగిన వాటి గురించి మర్చిపోండి. ఇకపై మీనాక్షి ఆధ్వర్యంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ బాగా పనిచేస్తారనే నమ్మకం ఉందని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

## మీనాక్షి నటరాజన్ ను కలిసిన మంత్రి పొన్నం



హైదరాబాద్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ గా మొదటి సారి హైదరాబాద్ వచ్చిన మీనాక్షి నటరాజన్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ దిల్ కుష గెస్ట్ హౌజ్ లో మర్యాద పూర్వకంగా కలిసారు.

## కన్నతల్లిలా ప్రేమ చూపండి కిషన్ కు రేవంత్ లేఖ



వార్తా 3 లో

## రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలి




వార్తా 3 లో

## ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి



వార్తా 3 లో

# ఇప్పుడు మనం ప్రభుత్వం లో ఉన్నాం.. పేద వాడి కోసం పని చేయాలి.

### మీనాక్షి నటరాజన్.. ఏఐసీసీ ఇంచార్జ్.




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ఇప్పుడు మనం ప్రభుత్వం లో ఉన్నాం.. పేద వాడి కోసం పని చేయాలి.

పేదల మొఖంలో నవ్వులు చూడాలి.. అప్పుడే మనం పని చేసినట్టు..

కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో పోరాట శక్తి ఉంది.. అనేక రకాలుగా పోరాటాలు చేసాము.. అందుకే తెలంగాణ లో అధికారంలోకి వచ్చాము.

రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ కోసం భారత్ జొడో యాత్ర నిర్వహించి ఒక మైదానాన్ని తయారు చేశారు.

మనం దాని కోసం పోరాటం చేయాలి..

బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలతో మనం ఇక్కడ పోరాటం చేయాల్సి ఉంది.

కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పోరాటం చేసి స్వాతంత్రాన్ని తెచ్చింది... కాంగ్రెస్ ఎలాంటి పోరాటానికి అయిన సిద్ధంగా ఉన్నాం..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టింది.

ఇవన్నీ ప్రజలకు సక్రమంగా అందాలి

పదేళ్లు గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేసారు..

వారికి న్యాయం జరగాలి.. పదవులు పొందిన వారు ప్రజల కోసం పని చేయాలి..

మనం చేసిన పనులను ప్రజలకు వివరించాలి.

దేశంలో ఎక్కడా లేని విదంగా ఇక్కడ కులఘనన చేపట్టాము.. ఇది చాలా గొప్ప విషయం..ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలి.

గ్రామ గ్రామన ఎర్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి. ఈ విషయంలో పీసీసీ ఒక పకడ్బందీగా కాలెండర్ సిద్ధం చేయాలి.

## మార్చి 6న తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది** తెలంగాణ కేబినెట్ మార్చి 6న భేటీ కానుంది సీఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం కాబోతున్న మంత్రివర్గం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనుంది. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహణ, బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త రేషన్ కార్డుల పంపిణీ, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ డెసిషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

ప్రజాబలం

# 01 మార్చ్ 2025 శనివారం

## ధరాభారం.. మద్దతు దూరం

దేశానికి రైతే వెన్నెముక అంటూనే, ఆ వెన్నెముకను విరిచే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు రైతాంగ ప్రయోజనాలు కాపాడే వ్యవసాయ విధానాలను పాలక పార్టీలు, ప్రభుత్వాలు అమలు జరపకపోగా హరిస్తున్నాయి. పండించే పంటలకు న్యాయమైన ధర లభించకపోతే రైతుకు నష్టదాయకంగా మారి సేద్యమే సంక్షోభంలో పడుతున్నది. నేడు భారత రైతాంగం ఈ సమస్యనే ఎదుర్కొంటున్నారు. నెహ్రూ పాలనలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే విధానాలు అమలు చేయని ఫలితంగా దేశంలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడింది. అవమానకరమైన పిఎల్ 480 ఒప్పందం ద్వారా అమెరికా నుండి పెద్దఎత్తున గోధుమలు దిగుమతి చేసుకున్నాం.ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచే విధంగా రైతాంగానికి మేలు రకమైన విత్తనాలు, పంటకు కావాల్సిన పెట్టుబడి, నాణ్యమైన ఎరువులు, మంచి ధర లభించే మార్కెట్ సౌకర్యం కల్పించి ఉంటే ఆహార సంక్షోభం వచ్చేది కాదు. మద్దతు ధరల నేపథ్యం భారత వ్యవసాయరంగాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అనుగుణమైన విధానాలను అమెరికా అమలు జరిపింది. మొదట ముక్కిపోయిన గోధుమలను భారత దేశానికి ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంది. తమ దేశ ఎరువుల రంగానికి భారత దేశాన్ని పెద్ద మార్కెట్‌గా మార్చే వ్యూహాత్మక విధానాలకు సిద్ధమైంది.

అందుకు ఫోర్డు ఫౌండేషన్‌ను ఉపయోగించింది. 1959లో భారత దేశానికి వచ్చిన ఈ ఫౌండేషన్ నాట్లు వేయటానికి ముందే పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని భారత ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగానే వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు కోసం 1964లో ఎల్‌కె ఝా అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. దాని సిఫార్సుల ఆధారంగా 1965లో వ్యవసాయ ధరల కమిషన్ (ఎపిసి) ఏర్పడింది.ఇది ప్రతి సంవత్సరం మద్దతు ధర, సేకరణ గురించి ప్రకటిస్తుంది. ఎసిపిని 1985లో వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్‌గా కేంద్ర ప్రభుత్వం మార్చింది. ముందుగానే మద్దతు ధర ప్రకటించమని ఫోర్డు ఫౌండేషన్ చెబితే, పంటల దిగుబడి పెంచటానికి సస్యవిప్లవం ప్రకటించమని ప్రపంచబ్యాంకు భారత ప్రభుత్వానికి చెప్పింది. సస్యవిప్లవం పేరుతో అమెరికా కంపెనీల ఎరువుల, పురుగు మందుల వ్యాపారానికి భారత దేశాన్ని ముఖ్య కేంద్రం గా మార్చటమే ప్రపంచ బ్యాంకు ఎత్తుగడ. ప్రపంచ బ్యాంకు సూచనలకు అనుగుణంగా 1966లో దేశంలో సస్యవిప్లవాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా నుంచి హైబ్రీడ్ విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందులు దేశంలోకి దిగుమతి అయ్యాయి. సస్యవిప్లవ ఫలితంగా రైతాంగానికి పంట ఖర్చులు పెరిగాయి. అందుకు తగ్గ ఆదాయం మాత్రం రైతాంగానికి లభించలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో పంటలకు మద్దతు ధర అంశం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా జరుగుతున్న చర్చ లో విధాన నిర్ణేతలు, పరిశోధకులు, ఆలోచనాపరులు ప్రభుత్వ పెట్టుబడులు లేదా ఇన్‌పుట్ సబ్సిడీల ద్వారా ఉత్పత్తి వ్యయానికి మద్దతు మార్గాలను సూచించారు. 1964లో ఎల్‌కె ఝా కమిషన్ సిఫార్సుల మేరకు రైతాంగానికి మద్దతు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం స్వీకరించింది. ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర విధానం ఒక నిర్దిష్ట పంట ఉత్పత్తి వ్యయాన్ని అంచనా వేయటానికి అనుసరించే విధానాలను వ్యవసాయ ఖర్చుల ధరల కమిషన్ (సిఎసిపి) ప్రచురించిన వార్షిక ధరల విధాన నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదిక ప్రకారం సిఎసిపి భారత దేశంలో ప్రధాన పంటల సాగు ఖర్చును అధ్యయనం చేయటానికి 'సమగ్ర పథకాన్ని' 1971 నుండి అమలు చేసింది. ఈ పథకం ద్వారా మూడు సంవత్సరాల ఖర్చులను కలిపి పంటల ఉత్పత్తి ఖర్చును వ్యవసాయ ధరల కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ విధానం రైతాంగ ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. రెండు సంవత్సరాల పంట ఖర్చులు తక్కువా ఉంటే, ఆ ఖర్చును మూడవ సంవత్సరం పంట ఖర్చులతో కలిపి నిర్ణయించటం వలన పంట ఖర్చు తక్కువగా నమోదు అవుతుంది. దాన్ని ఆధారం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర తక్కువ ప్రకటిస్తుంది.అంతేకాకుండా పంటల ఉత్పత్తి ఖర్చును రాష్ట్రాల వారీగా సేకరించి దానిని దేశ సగటుగా నిర్ణయించటం జరుగుతున్నది. ఒక పంటకు సాగు ఖర్చులో రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంది. దీనివల్ల ఎక్కువ ఖర్చు ఉన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం రాష్ట్రాల వారీగా పంట ఖర్చును లెక్కించి ఆయా రాష్ట్రాలకు విడిగా మద్దతు ధరను ప్రకటిస్తే రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అలా చేయకపోవటం రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒక పంటకు ఉత్పత్తి వ్యయం అనేది పంట కోసం పెట్టిన ఖర్చు, భూమి అద్దె, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ, మూలధనంపై వడ్డీ తదితరాలు లెక్కించి నిర్ణయించాలి.

అది సమగ్రంగా ఖర్చుగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వాలు, వ్యవసాయ వ్యయ ధరల కమిషన్ ఆ విధంగా పంట వ్యయాన్ని లెక్కించటం లేదు. బ్యాంకులు ఇచ్చే పంట రుణం ప్రామాణికంగా తీసుకుని పంటకు మద్దతు ధరను ప్రకటిస్తున్నాయి. ఫలితంగా రైతాంగానికి సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో కూరుకు పోతున్నారు. వివిధ కమిషన్ల సూచనలు: ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ (ఎన్‌సిఎఫ్) కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) సగటు ఉత్పత్తి వ్యయంకంటే (పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ మొదలైన ఖర్చులు) కనీసం 50% ఎక్కువగా ఉండాలని సిఫార్సు చేసింది. 1979 -80లో ఉత్పత్తి వ్యయం అంచనాలపై ప్రత్యేక నిపుణుల (యస్‌ఆర్ సేన్) కమిటీ, 1990లో ఏర్పాటు చేయబడిన పంటల ఉత్పత్తి వ్యయ పద్ధతి సమీక్ష కోసం నిపుణుల (సిహెచ్ హనుమంతరావు అధ్యక్షతన) కమిటీ, పంటల వ్యయం గురించి సిఎసిపి ఉపయోగించిన పద్ధతికి సంబంధించిన అనేక సమస్యలు లేవనెత్తాయి. సేన్, భాటియా (2004) కమిటీలు కూడా యాజమాన్యంలోని భూమి అద్దె విలువను కూడా ఉత్పత్తి వ్యయంలో లెక్కించబడుతుందని ఎత్తిచూపారు. భూయజమాని మూలధనంపై వడ్డీ ఖర్చు 10%గా అంచనా వేసింది. ఈ సిఫార్సులను ప్రభుత్వాలు, సిఎసిపి పరిగణనలోకి తీసుకోలేదు.

2014లో మోడీ నాయకత్వాన మొదటిసారి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పింది. ఇంతవరకు ఆచరణలో అమలు జరగకపోగా నేడు దాని ఊసే ఎత్తటం లేదు. రైతుల ఆదాయం పెరగకపోవటం పైన, మద్దతు ధరల పైన మోడీ ప్రభుత్వంపై వివిధ రూపాల్లో వ్యతిరేకత పెరుగుతూ ఉండటంతో, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంట ఉత్పత్తి వ్యయంపై అదనంగా 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడే మోడీ ప్రభుత్వ వంచన బయటపడింది.

స్వామినాథన్ కమిషన్ చెప్పినట్లు అన్ని రకాల ఖర్చులను లెక్కించకుండా, ఒక్క పంట ఖర్చునే తీసుకుని దానిపై 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తున్నది. 2024 -25 సంవత్సరానికి ఎకరా సేద్యపు పంట ఖర్చు 28 వేలుగా నిర్ధారించి, సగటు దిగుబడి 20 క్వింటాళ్లు నిర్ణయించి, క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 14 వందలు పేర్కొని దానిపై 50% పెంచి 2100 రూపాయలుగా ప్రకటించి దాన్ని 2300 రూపాయలకు పెచింది. పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పుల వడ్డీలతో వాస్తవ వ్యయం రూ. 64 వేలు. క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 3200. దానిపై 50% కలిపితే 4,800 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించాలి. దీన్ని గమనించినప్పుడు స్వామినాథన్ సిఫార్సులను మోడీ ప్రభుత్వం వక్రీకరించి విధానం తెలుస్తుంది. మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించటానికి నిరాకరిస్తున్నది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, మద్దతు ధర 50% పెంచుతానని మోసపుచ్చుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాల ద్వారా మద్దతు ధరలకే మంగళం పాడి పంటల సేకరణ నుంచి తప్పుకుంటే, ఆ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఉవ్వెత్తున సాగటంతో, చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. స్వతంత్ర పాలన ప్రారంభం నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలన్నీ రైతాంగ వ్యతిరేక విధానాలనే అనుసరించాయి. రైతాంగ ప్రయోజనాలను హరించి, బడా వ్యాపారుల ప్రయోజనాలకు అనుకూలంగా పంటల మద్దతు ప్రకటిస్తున్నాయి. గిట్టుబాటు గాని ధరల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయారు.

## మీనాక్షి నాటరాజన్ పై తెలంగాణ కాంగ్రెస్ కోటి ఆశలు

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. గాంధీ భవన్ వ్యూహాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలున్నాయి. అయితే ప్రతిపక్షాలు చేసే విమర్శలు, వారి రచ్చకంటే సొంత పార్టీలోనే కుమ్ములాటలు పీక్స్ లో ఉంటాయి. ఏ రోజూ మీడియా బ్రేకింగ్స్ కు తక్కువ కాకుండా మాంచి స్టఫ్ ఇస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే బిఆర్ ఎస్ చేసే విమర్శల కంటే సొంతపార్టీ నేతలే తమ పార్టీ మంత్రులు,ముఖ్యమంత్రులపై చేసుకునే విమర్శలే మాంచి ఘాటుగా ఉంటాయి. అంతలా విభేదాలకు కేరాఫ్ అడ్రస్ గాంధీ భవన్ అనేలా తాజా పరస్దితులు తయారయ్యాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జిగా బాధ్యతలు తీసుకుని, తొలిసారి హైదరాబాద్ కు వచ్చిన మీనాక్షీ నటరాజన్ పైనే కాంగ్రెస్ క్యాడర్ గంపెడు ఆశలు పెట్టుకుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికా?రానికి దూరంగా ఉన్నప్పుడు ఇంట్లో గొడవలు సర్దుకున్నాం. ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఏంటీ రచ్చ అంటూ కొందరు నేతలు ఇప్పటికే మీనాక్షి నటరాజన్ కు తెలంగాణలో పరిస్దితులు వివరించినట్లు సమాచారం. మీనాక్షి నాటరాజన్ అందరిలాకాదు. విభిన్నమైన నేతల్లో ఒకరామె. మధ్యప్రదేశ్ కు చెందిన ఈమె మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, పార్టీలోనే కొనసాగడం మాత్రమేకాదు. పార్టీ కోసం కష్టపడే ,నిజాయితీ గల నేతల్లో ఈమె ముందు వరుసలో ఉంటారు. హంగు, ఆర్భాటాలకు దూరంగా, అవినీతికి మరింత దూరంగా ఉండే మీనాక్షికి ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ లో విభేదాలను సర్దుబాటు చేయడం మాత్రమేకాదు, మరోసారి అధికారంలోకి వచ్చేలా  ఇప్పటి నుండే కేడర్ ను బలోపేతం చేసేలా అధిష్టానం పెద్ద టాస్క్ ఇచ్చింది. అందుకే అన్నీ ఆలోచించి, ఆ సమర్ధత ఉన్న నేత కాబట్టే మీనాక్షీ నటరాజన్ ను రంగంలోకి దింపింది అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పార్టీకి మంచి మైలేజి వస్తుందని అధిష్టానం పెట్టుకున్న అంచనాలు అంతలా ఫలించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బయటవాళ్లు సరే, ముందు సొంత పార్టీలోని కొందరు బిసి నేతలే కులగణనపై నిప్పులు చెరుగుతున్నారు. తప్పుల తడకగా ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆరు గ్యారెంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ , అవి అమలు చేస్తున్నామని చెబుతున్నా, ఆశించిన స్దాయిలో మైలేజ్ పొందలేకపోతోంది. దీనికి తోడు మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధి అంటూ ఎత్తుకున్న కొత్త సవాళ్లు తలపోటుగా మారాయి. వీటివల్ల పార్టీకి నష్టం జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది. క్రిందిస్దాయి కేడర్ మనో ధైర్యం సడలకుండా , భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. మరో పార్టీ వైపు వలసలు లేకుండా అడ్డుకట్ట వేయాల్సిన పరిస్దితులున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల కాలంలో కొందరు నేతలు చేస్తున్న విమర్శలు పార్టీలో కులాల మధ్య చిచ్చుపెడుతున్నాయి. ఇంటి గుట్టు బజారుపాలు అన్నట్లుగా ఇష్టమొచ్చినట్లు నేతలు చేస్తున్న విమర్శలు పార్టీ పరువు తీసేలా ఉన్నాయి. ఏకంగా ముఖ్యమంత్రిని కూడా వదలకుండా సొంత పార్టీలో? అసమ్మతి పీక్స్ కు చేరుకుంది. ఈ నేపథ్యంలో నేతల మధ్య సయోధ్యత కుదర్చడంతోపాటు, హద్దుమీరుతున్న నేతలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. దీనికి తోడు ముఖ్యంగా గతంలో? ఇన్ ఛార్జ్ మార్పుకు ప్రధాన కారణమైన కొత్త,పాత నేతల మధ్య విభేదాలను తక్షణం గాడిలో పెట్టడంతోపాటు, పార్టీని దశాబ్ధాలుగా నమ్ముకున్న క్యాడర్ కు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. ఇలా ఓవైపు ప్రభుత్వ నిర్ణయాల ప్రభావం, మరోవైపు నేతల మధ్య విభేదాలకు ముగింపు ఇప్పుడు తెలంగాణ కొత్త బాస్ మీనాక్షి నటరాజన్ పై ఉంది. కేంద్ర పెద్దలు నమ్మినట్లు పనిరాక్షసిలా పోరొందిన మీనాక్షి,

## మాజీ మంత్రి హరీష్ రావు పై మరో కేసు నమోదు



**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిది** బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు అయింది  బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్ రావు ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్ రావు, ఏ-3 సంతోష్ కుమార్, ఏ -4 గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్, ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో అరస్టయి బెయిల్‌పై విడుదల అయిన సమయంలో వంశీకృష్ణ జైలు వద్ద మీడియాతో మాట్లాడారని దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట పోలీసులను విమర్శించడంతోపాటు, తనపై ప్రతీకారం తీర్చుకుంటామని వంశీకృష్ట మాట్లాడినట్లు చక్రధర్ గౌడ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి అభ్యంతకరమైన మాటలు లేవని తనను అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించారని,  న్యాయపోరాటం కొనసాగిస్తానని చెప్పడం వలనే తనపై అక్రమంగా కేసులు పెట్టారని వంశీ చెబుతున్నారు. కాగా ఈ కేసుకు సంబంధించి పోలీసుల దర్యాప్తు ఎలా ఉండబోతోందో చూడాలి.

గత ప్రభుత్వానికి అడ్డు తగిలిన వ్యక్తులను ఒక్కొక్కరిగా చంపేసుకుంటూ వస్తున్నారని, వాళ్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆ పార్టీ నేత చక్రధర్ గౌడ్ అన్నారు. తనకూ ప్రాణహాని ఉందని తన అంతు చూస్తామంటూ సోషల్ మీడియా వేదికగా బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం కోసం కొట్లాడుతున్న గొంతుకలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. చావు ఏదో ఒకరోజు తప్పదు. కానీ సమాజం కోసం పోరాడి చావడానికి సిద్ధమేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యక్తి స్వేచ్ఛను హరించారని కోర్టు మెట్లెక్కిన మొట్టమొదటి వ్యక్తిని తానేనన్నారు. కేసు వెనక్కి తీసుకోమని కొన్ని శక్తులు తనను వెంటాడుతున్నాయన్నారు. ఈ క్రమంలో తనకు ఏమౌతుందోనని తన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

కాగా మాజీ మంత్రి హరీష్‌రావు తన ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితుల ఫోన్‌లను ట్యాప్ చేయించాడని సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. తన ఫోన్ ట్యాప్ అయిందంటూ గత ఏడాది జూన్ 19న చక్రధర్‌గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు పట్టించుకోక పోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు చక్రధర్‌గౌడ్‌ను గతంలో విచారించిన పోలీసులు సరైన ఆధారాలు తీసుకు రావాలని సూచించారు.

ఈ మేరకు చక్రధర్‌గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ట్యాప్ అయినట్టు అనుమానిస్తున్న సెల్‌ఫోన్‌తో పాటు యాపిల్ కంపెనీ నుంచి ఫోన్ ట్యాప్ అయిందని వచ్చిన మెయిల్ కాగితాలు, ఇతర వివరాలను విచారణ అధికారులకు అందచేశారు. హరీశ్‌రావుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాననే కక్షతో తనపై అనేక కేసులు పెట్టి జైలుకు పంపించారని చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయకసాగర్ కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది తానేనని ఆయన వెల్లడించారు.

## రూ 3,22,359 కోట్లుతో ఏపీ వార్షిక బడ్జెట్

### ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల
### రెవెన్యూ వ్యయం రూ. 2,51,162 కోట్లు.
### రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు

అమరావతి 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏపీ రూ.3,22,359 కోట్లుతో వార్షిక బడ్జెట్ ను అర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,51,162 కోట్లు.రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ద్రవ్య లోటు రూ. 79,926 కోట్లు.  మూల ధన వ్యయం రూ.40,635 కోట్లు. అమరావతి నిర్మాణం కోసం రూ.6,000 కోట్లు. రహదారుల నిర్మాణానికి రూ.4,220 కోట్లు కేటాయింపు చేసారు. వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ. 31,806 కోట్లు,  బీసీ సంక్షేమం కోసం రూ.23,260 కోట్లు,  వైద్యరోగ్య శాఖకు రూ.19,265 కోట్లు,  పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధికి రూ.18,848 కోట్లు. జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు,  పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు. ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు.  సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10కోట్లు ..
రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ సీఎం కాల్ సెంటర్ కోసం రూ.101 కోట్లు..
ఎన్టీఆర్ భరోసా కోసం రూ.27,518 కోట్లు
ఆదరణ పథకం కోసం వెయ్యి కోట్లు..
డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కోసం రూ.3,486 కోట్లు..
తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు..
దీపం 2.0 కోసం రూ.2,601 కోట్లు, ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమానికి రూ. 10,619 కోట్లు.
రవాణా శాఖకు రూ.8,785 కోట్లు కేటాయింపు జరిగింది.

## నల్లచెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైడ్రా కమిషనర్ రంగనాథ్ నేడు కూకట్ పల్లి లోని నల్లచెరువును సందర్శించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల అభివృద్ధిలో భాగంగా నేడు ఆయన ఇక్కడ పర్యటించారు. ముఖ్యంగా రేపటి తరాలకు చెరువులను, కుంటలను కాపాడి వారికి అందించడమే లక్ష్యంగా హైడ్రా ముందుకు వెళుతుందని ఆయన వెల్లడించారు. నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రస్తుతం నల్లచెరువులో జరుగుతున్న నీటి తొలగింపు అదేవిధంగా ఉడికతీత పనులపై అధికారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు సంబంధించి ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో చెరువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు

PARTCULARS OF OWNERSHIP IN RESPECT OF PRAJABALAM TELUGU DAILY **FORM IV**

1).Place of Publication ;Hyderabad

2).Periodicity of its Publicity ;Daily

3).Printer's Name ; A.SRAVANTHI
Nationality ;Indian
Address ;# 5-2-518, OSMAN GUNJ, RISALA ABDULLA, HYDERABAD -500095, (T.S)

4).Publisher's Name ; A.SRAVANTHI
Nationality ;Indian
Address ;# 5-2-518, OSMAN GUNJ, RISALA ABDULLA, HYDERABAD -500095, (T.S)

5).Editor's Name A.SRAVANTHI
Nationality ;Indian
Address ;# 5-2-518, OSMAN GUNJ, RISALA ABDULLA, HYDERABAD -500095, (T.S)

I A.SRAVANTHI hereby declare that the particulars given aboveare true to the best of my knowledge and belief



Date; 1 st March 2025 Signature of Publisher

# రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలి

**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** మీనాక్షి నటరాజన్ గారి లాంటి వారిని ఇంచార్జ్ గా నియమించినందుకు

పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

ఇది నిరంతర ప్రక్రియ.. ఒకరోజుతో ముగిసేది కాదు

ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి

పార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది

పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చాం..

సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి అవకాశాలు రాలేదు

వారినికాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉంది..

రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తాం

వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది.

మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం

పదవులు వచ్చిన వారూ పార్టీ కోసం కష్టపడాలి

పనితీరు సరిగా లేని వారికి రిన్యూవల్ ఉండదు

మంచిని మైక్ లో చెప్పండి%ొా% చెడును చెవిలో చెప్పాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా..

రూ.4200 కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది

50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నాం

రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం

రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం

మన సక్సెస్ స్టోరీని మనమే చెప్పుకోవాలి

మన ప్రభుత్వం కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది

పెద్ద పెద్ద విమర్శకులు కూడా మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

దేశంలోనే అత్యధిక విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్న రాష్ట్రం తెలంగాణ

ఇది మన చిత్తశుద్ధికి నిదర్శనం

రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం

స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం

దేశానికి మేం ఒక కొత్త మోడల్ ను క్రియేట్ చేస్తున్నాం

రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలి

మోదీని గద్దె దించే వరకు మనం కష్టపడాలి

రాహుల్ గాంధీ పట్టుదలతోనే కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయగలిగాం

రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే%ొా% దేశంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకొస్తే ఇంకెన్ని చేయొచ్చు%ొా

దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ గ్రామగ్రామాన తిరుగుతున్నారు

అలాంటి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించొద్దురాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎజెండాగా పనిచేయాలి

## తెలుగు భాషకు ఖండవల్లి సేవలు

తెలుగునాట తెలుగు భాష నేర్చు కోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారం తో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహి త్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించా రు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శర వేగంగా రాసేవారు. మద్రాసు మెయి ల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు.

ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 – జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతా మహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మిం చారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమ కొండ లోను పూర్తయ్యాయి. తరు వాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాల లో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యా పకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథము లుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారం భించారు. 'తెలుగుదుక్కి' శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు. 1936లో ఎంఏ (తెలుగు సంస్కృ తం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయ ప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు. ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదల య్యాయి. 1957 నుంచి ఓరియం టల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభ మయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థు లు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగ తులు తీసుకునేవారు. ఉస్మానియా లో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర%–% సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హర విలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహా భారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారం భించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవ ల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు.

# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

**ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి**

**పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు**

**మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ**

**సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి**

**ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 28: (ప్రజాబలం ప్రతినిధి)** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పి అఖిల్ మహాజన్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు.ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు.ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు.పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు.ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 5065 మంది, రెండవ సంవత్సరం లో 4245 మొత్తం 9310 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకు గాను 16 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 42942 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో 27170 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడి నవని ఇంకను 15772 దరఖాస్తులు పెండింగ్లోగలవని తెలిపినారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్డీవోలు రాజేశ్వర్ రాధాబాయి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లిలా ప్రేమ చూపండి

## కిషన్ కు రేవంత్ లేఖ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి 28దేశంలో తెలంగాణ రాష్ట్రం ఉందని ముందు గుర్తించండి. కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న మీరు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర హక్కులను సాధించడంపై దృష్టి సారించండి. బెంగుళూరు, చెన్నై నగరాలపై చూపుతున్న ప్రేమ హైదరాబాద్ నగరంపై ఎందుకు చూపలేక పోతున్నారని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా చేసిన కామెంట్స్ పై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ఆయనకు లేఖ రాశారు. రాష్ట్రంపై కేంద్రం చూపుతున్న వివక్షను సీఎం లేవనెత్తుతూ సీఎం లేఖలో పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖ ఆధారంగా.. సొంత రాష్ట్రం కంటే ఇతర రాష్ట్రాలకే తెలంగాణకు చెందిన కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిలో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రాజెక్ట్ ల మంజూరులో కేంద్ర మంత్రిగా మీ బాధ్యత గుర్తు చేస్తున్నానంటూ, సీఎం లేఖలో పలు విషయాలను ప్రస్తావించారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో కేంద్రానికి ఒక విధానం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారంటూ.. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న మీరు వ్యాఖ్యలు చేయడం పూర్తి బాధ్యతారాహిత్యమన్నారు.

తెలంగాణలో 2023, డిసెంబరు 7న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచే పూర్తి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పాలన సాగుతోందన్నారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న సమాఖ్య విధానానికి పూర్తిగా కట్టుబడి ఉండి తమ సర్కార్ నడుచుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల సాధన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ అభివృద్ధికి కీలకమైన హైదరాబాద్ మెట్రో ఫేజ్-11,ప్రాంతీయ రింగు రోడ్డు ఆర్ఆర్ఆర్, మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని బందరు సీ పోర్ట్ కు గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణాల సాధనకు కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామన్నారు. ఈ విషయం మీకు స్పష్టంగా తెలుసు కానీ, ఆయా ప్రాజెక్టుల సాధనకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు కిషన్ రెడ్డిని కలిసిన విషయాన్ని గుర్తు చేయాలనుకుంటున్నట్లు సీఎం తెలిపారు.తెలంగాణకు జీవనాడి అయిన హైదరాబాద్ నగరంలో మెట్రో ఫేజ్ -1 69 కి.మీ నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని లేఖలో వివరించారు. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టపై పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు.ముఖ్యమంత్రిగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు.

హైదరాబాద్ నలుమూలలను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు వీలుగా మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా 5 కారిడార్లను ప్రతిపాదించామన్నారు.నాగోల్ ? రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 36.8 కి.మీ. రాయదుర్గం ? కోకాపేట నియోపొలిస్, ఎంజీబీఎస్ ? చాంద్రాయణగుట్ట 7.5 కి.మీ, మియాపూర్ ? పటాన్ చెరు 13.4 కి.మీ, ఎల్ బీ నగర్ ? హయత్ నగర్ 7.1 కి.మీ మార్గాల నిర్మాణానికి రూ.24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురికి 2024, జనవరి 4వ తేదీన వినతిపత్రం అందజేసిన విషయాన్ని సీఎం లేఖలో వివరించారు. తర్వాత 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు ప్రతిపాదనలు అందజేశానన్నారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో మీతో సమావేశమై హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను తెలియజేసి లేఖను అందజేసినట్లు కిషన్ రెడ్డికి సీఎం గుర్తు చేశారు.ఈ ఏడాది జనవరి 24న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో ఆయనను కలిసి మెట్రో ఫేజ్-11 ప్రాధాన్యాన్ని సవివరంగా తెలియజేసినట్లు సీఎం లేఖలో వివరించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు.

మెట్రో ఫేజ్-ఎఎకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించాం. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత, తెలంగాణ నుంచి మీరు కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలోనే 2021, ఏప్రిల్లో బెంగళూర్ మెట్రో ఫేజ్-11 అంచనా వ్యయం రూ. 14,778 కోట్లు, 2024 ఆగస్టులో బెంగళూర్ మెట్రో ఫేజ్-1 అంచనా వ్యయం రూ.15,611 కోట్లు, 2024, అక్టోబరులో చెన్నై మెట్రో ఫేజ్-11 అంచనా వ్యయం రూ.63,246 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు.హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎకు ఆమోదం తెలపాలని ఏడాది కాలంగా మేం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, ప్రధానమంత్రితో పాటు తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ఉన్న విజ్ఞప్తి చేస్తూనే ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగర చరిత్ర, సంస్కృతితో ముడిపడి ఉండడంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో వేలాది ఎకరాలకు సాగు నీరు అందించే మూసీ నది పునరుజ్జీవనంపైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పునరుజ్జీవనంలో భాగంగా గోదావరి నీటిని మూసీతో అనుసంధానించడం, 55 కిలోమీటర్ల మేర మూసీకి ఇరువైపులా ఎస్టీపీల నిర్మాణం-వారసత్వ వంతెనల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఇంత కీలకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను 2024, జులై 22వ తేదీన కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మూసీ పునరుజ్జీవంపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానన్నారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగర అవసరాలను తీర్చడంతో పాటు నగరంపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడం,జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు నగరాన్ని అనుసంధానించేందుకు ప్రాంతీయ రింగు రోడ్డు ఎంతో అవసరమని సీఎం రేవంత్ రెడ్డి తాను రాసిన లేఖలో వివరించారు.

# రైతులకు యూనిక్ ఐడీతోనే సేవలు

రాజమండ్రి, ఫిబ్రవరి 28 ప్రభుత్వ డిజిటల్ మిషన్లో భాగంగా రైతులకు ఇప్పుడు కేంద్రప్రభుత్వం యూనిక్ ఐడీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది.. భూమి ఉన్న ప్రతీ ఒక్క రైతుకు పదకొండకెల నెంబరు, రిజిస్టర్ ఐడీద్వారా పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేయబోతుంది.. అంతేకాకుండా ఇకపై ఈ ఐడీ ఆధారంగానే రైతుకు సంబందించిన అన్ని కార్యకలాపాలు నిర్వహించబోతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా గత 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈప్రక్రియ వేగవంతంగా పూర్తిచేస్తోంది.. ఇప్పటికే 50 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తికాగా మరింత వేగవంతం చేస్తోంది.. ఇకపై ఈ యూనిక్ ఐడీ జనరేట్ అయితేనే పథకాలు వర్తిస్తాయి..వెబ్ల్యాండ్ డేటాను అగ్రి స్టాగ్ అనే వెబ్ సైట్కు ఫార్మర్ రిజిస్ట్రీ అనుసంధానించారు.. ఆధార్ నెంబర్ ఎంటర్ చేసిన వెంటనే ఆధార్తో లింక్ అప్ అయిన భూమి తాలూకా డీటైల్స్ వస్తాయి.. ఈభూమికి సంబందించి ఏయే సర్వే నెంబర్లు ఉన్నాయో సంబందిత రైతుకు ఓటీపీ జనరేట్ అవుతుంది.. ఆ ఓటీపీ ఎంటర్ చేసిన వెంటనే పదకొండంకెట సంఖ్య క్రియేట్ అవుతుంది. ఆ నెంబరే యూనిక్ ఐడీ.. ఈ ఐడీ ద్వారానే ఇకపై రైతు సంబందింత పథకాలన్నీ వర్తింపచేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలుచేస్తోంది.. అయితే ఇందులో ఇప్పటికే తమ భూములు వెబ్ల్యాండ్ డేటాలో తమ పేరున ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉండవుకానీ కొత్త గా కొనుగోలుచేసుకునే వారికి మాత్రమే ఇబ్బందులు ఉండవచ్చు.. ప్రస్తుతం మనం ఏప్రభుత్వ పథకాన్ని పొందుకోవాలన్నా, లేదా ఎటువంటి లావాదేవీలు చేయాలన్నా ఆధార్ సంఖ్య అత్యంత అవసరం.. అలాగే ఇప్పుడు రైతులు తమకు ప్రభుత్వం ద్వారా అందించే ఏ పథకం అయినా వర్తించాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో యూనిక్ ఐడీ కలిగి ఉండాలి.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం కిసాన్ పథకం అమలు అవుతుండగా వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఏటా రూ.6 వేల పెట్టుబడి సాయం అందిస్తోంది..

# ఇంటర్ పరీక్షలకు అంతా సిద్ధం

విజయవాడ, ఫిబ్రవరి 28, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ రెగ్యులర్ పరీక్షలకు అంతా సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ఇందులో మార్చి 1 నుంచి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 3 నుంచి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పరీక్షలు మార్చి 3 నుంచి 15 వరకు జరగనున్నాయి. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఇప్పటికే ఇంటర్ బోర్డు జారీ చేసింది. హాల్‌టికెట్లను విద్యార్థులే నేరుగా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.మరోవైపు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని జిల్లాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెగ్యులర్ ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1535 కేంద్రాలను ఏర్పాట్లు చేయగా.. అందులో 68 సెంటర్లను సున్నిత, 36 కేంద్రాలను అతి సున్నితమైనవిగా అధికారులు గుర్తించారు. వీటన్నింటిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాలతో అనుసంధానించి అమరావతిలోని చీఫ్ సూపరింటెండెంట్ లైవ్ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ విధించనున్నారు. అలాగే చుట్టుపక్కల ఉండే జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ కేంద్రాలు పూర్తిగా మూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబరు 18004251531 ఏర్పాటు చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను కూడా నెలకొల్పనున్నారు..పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టిపరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మొబైల్ ఫోన్లను పరీక్ష కేంద్రానికి బయటే వదిలేసి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొంది. పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవడానికి వీలుగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరిచి.. ఎలాంటి లీకేజీలకు తావులేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు.

# పోసాని తర్వాత లిస్టులో ఉన్నది శ్రీ రెడ్డి?

విజయవాడ, ఫిబ్రవరి 28,సినీ నటుడు, దర్శక రచయిత పోసాని కృష్ణ మురళి అరెస్టుతో ఏపీ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలు మరోసారి తెరపైకి వచ్చాయి. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్, జనసేనాని పవన్ కళ్యాణ్ మీద పోసాని బూతులతో విరుచుకుపడిన సందర్భాలు ఉన్నాయి. ఆయన మీద కూటమి పార్టీల అభిమానులు పలు కేసులు పెట్టారు. వాటి ఆధారంగా అరెస్టు జరిగింది. అయితే, ఇప్పుడు పోసాని అరెస్టు తర్వాత టార్గెట్ ఎవరు అనే చర్చ జరుగుతోంది.బూతులకు మూల్యం చెల్లించక తప్పదా?పోసాని అరెస్టు తర్వాత ఇటు సినిమా, అటు రాజకీయ వర్గాలలో నటి శ్రీ రెడ్డి పేరు బలంగా వినపడుతోంది. ఆవిడ చేసిన సినిమాలు తక్కువ. అంతకు ముందు యాంకరింగ్ చేశారు. టీవీ షోలో న్యూస్ రీడర్ కింద పని చేశారు. అప్పట్లో ఆవిడ పాపులర్ కాదు... తెలుగు ఫిలిం ఛాంబర్ ముందు ఎప్పుడు అయితే నగ్న ప్రదర్శన చేశారో ఆ తరువాత ఆవిడ పాపులర్ అయ్యారు. అప్పుడు కూడా అవకాశాలు రాలేదు. కానీ, ఎప్పుడు అయితే వైసిపి టర్న్ తీసుకున్నారో అప్పటి నుంచి శ్రీ రెడ్డి వార్తల్లో వ్యక్తి అయ్యారు.తనను తాను వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానిగా శ్రీరెడ్డి పేర్కొంది. వైసిపి పార్టీకి మద్దతుగా, ఆ పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ... ఆ పార్టీ ప్రత్యర్థుల మీద బూతులతో శ్రీ రెడ్డి విరుచుకుపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబును తిట్టిన సందర్భాలు ఉన్నాయి. లోకేష్ నారాను అయితే పప్పు అని సంబోధించిన వీడియోలు కోకోల్లలు. పవన్ కళ్యాణ్ మీద అయితే చెప్పాల్సిన అవసరం లేదు. నీచమైన కామెంట్లు చేసింది. శ్రీ రెడ్డి మీద తెలుగుదేశం జనసేన పార్టీ క్యాడర్ నుంచి నాయకులు వరకు అందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోసాని తర్వాత లిస్టులో ఉన్నది ఆవిడ పేరేనని, ఆమె అరెస్టు కావడం కన్ఫర్మ్ అని రాజకీయ వర్గాలలో వినబడుతోందిపోసాని న్యాయవాది సైతం అరెస్ట్ తీరు సరికాదని చెబుతున్నారు తప్ప... అరెస్ట్ అక్రమం అని చెప్పడం లేదు. వైసీపీ సానుభూతిపరుల చెవిలో ఆ ముక్క పడిందో? లేదో? పోసాని గానీ, శ్రీ రెడ్డి గానీ మాట్లాడిన మాటలను వాళ్ళ తరపు వాదించే న్యాయవాదులు సైతం వెనకేసుకు రాలేని పరిస్థితి నెలకొంది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత... గతంలో గీత దాటి, హద్దు మీరి ప్రవర్తించిన ప్రతి ఒక్కరి మీద కేసులు నమోదు అవుతున్నాయి. మరి ముఖ్యంగా రాయలేని భాషలో బూతులతో విరుచుకుపడిన ప్రతి ఒక్కరినీ అరెస్టు చేస్తారని సంకేతాలు బలంగా వెళ్లాలి. దాంతో శ్రీ రెడ్డి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. పవన్ కళ్యాణ్, లోకేష్ – ఇద్దరికీ క్షమాపణలు చెబుతూ వీడియోలు విడుదల చేశారు. అయినా గతంలో మాట్లాడిన బూతులకు, వ్యక్తిగత దూషణలకు మూల్యం చెల్లించక తప్పదనే సమాచారం అందుతోంది.పోసాని అరెస్టు తర్వాత కూటమి ప్రభుత్వం మీద వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు, సానుభూతిపరులు సోషల్ మీడియాలో తమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దారుణంగా వ్యవహరిస్తుందని పేర్కొంటున్నారు. వాళ్లకు ధీటుగా కూటమి ప్రభుత్వ సానుభూతిపరులు పోసాని గతంలో మాట్లాడిన బూతు పురాణాన్ని బయటకు తీశారు. శ్రీ రెడ్డి అరెస్టు తర్వాత కూడా ఆవిడ పట్ల సానుభూతి కంటే వ్యతిరేకత వ్యక్తం అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# పవన్ జర్మన్ కామెంట్స్ పై చర్చ షురూ..

విజయవాడ, ఫిబ్రవరి 28, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడి హోదా పొందే అర్హత లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారుఆ పార్టీ వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా రాదని.. అలాంటి హోదా కావాలంటే జర్మనీ వెళ్లాలని పవన్ అన్నారు.అయితే, పవన్ కళ్యాణ్ ఎందుకు అలా అన్నారు? జర్మనీ లో ప్రతిపక్ష నాయకుడి హోదా ఎవరికి ఇస్తారు? ఎలా ఇస్తారు?ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలు తమ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ శాసనసభలో నినాదాలు చేశారు.అసెంబ్లీలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారపక్షంగా ఉన్నందున మిగిలిన ఏకైక పక్షం వైఎస్సార్‌సీపీకీ ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని వైఎస్ఆర్‌సీపీ నాయకులు వాదించారు.అనంతరం వారు సభను బహిష్కరిస్తూ బయటకు వెళ్లిపోయారుదీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. వచ్చే ఐదేళ్ల వరకు జగన్‌కు ప్రతిపక్ష హోదా లభించదని తేల్చి చెప్పారు.'ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానీ నేను కానీ నిర్ణయించింది కాదు. ఇది ప్రజల తీర్పు. రాజ్యాంగం నిర్దేశించిన రూల్. ఇది తెలిసి కూడా వైఎస్ఆర్సీపీ నాయకులు విలువైన అసెంబ్లీ సమయాన్ని వృథా చేస్తున్నారు' అని పవన్ కల్యాన్ అన్నారు.నిబంధనల ప్రకారం పార్లమెంట్/ శాసన సభలో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా దక్కాలంటే సభలో ఆ పార్టీకి కనీసం 10 శాతం సభ్యులుండాలి.2024 ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి 135, జనసేనకి 21, బీజేపీకి 8 స్థానాలొచ్చాయి. ఈ మూడు పార్టీల కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.వైఎస్ఆర్‌సీపీకి 11 స్థానాలు వచ్చాయి. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే వైఎస్ఆర్సీపీకి కనీసం 18 మంది ఎమ్మెల్యేల బలం ఉండాలి కాని 11 స్థానాలను మాత్రమే ఆ పార్టీ గెలుచుకుంది.జర్మనీ రాజకీయ వ్యవస్థలో ఏ పార్టీ అయినా ఒంటరిగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తగినంత ఓట్లను పొందడం కష్టం.అక్కడ బుందెస్టాగ్ (పార్లమెంట్)లో ప్రవేశించడానికి కనీసం 5 శాతం ఓట్లు దక్కాలి.తాజాగా జర్మనీలో ఎన్నికలు జరిగాయి. కొన్ని రోజుల కిందటి వరకు ప్రతిపక్ష కూటమిగా ఉన్న క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ (సీడీయూ), క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సీఎస్‌యూ) 28.6% ఓట్లతో ఘన విజయం సాధించింది.అయితే సీడీయూ/సీఎస్‌యూకి 630 సీట్లు ఉన్న బుందెస్టాగ్‌లో కేవలం 208 సీట్లే దక్కాయి.ప్రభుత్వం ఏర్పాటు కోసం అవసరమైన 316 సీట్ల లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది.ప్రతిపక్ష పార్టీ విషయానికి వస్తే ప్రభుత్వ కూటమిలో లేని పార్టీలు అన్ని ప్రతిపక్ష పార్టీలే. సాధారణంగా మన దేశంలోనూ అంతే.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల బాధ్యతలు ఎలా ఉంటాయో జర్మనీలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు అలాగే ఉంటుంది.అయితే, జర్మనీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అంటూ లిఖితరూపంలో గుర్తింపు, ప్రత్యేక స్థానం ఉండదు. ప్రతిపక్షాల్లో అత్యధిక ఓట్లు గెలుచుకున్న పార్టీకి సభలో, ప్రజల్లో ఇలాంటి గుర్తింపు దక్కుతుంది.జర్మనీలో కేవలం ప్రభుత్వమే కాదు, ప్రతిపక్ష పార్టీలు కూడా బిల్లులు ప్రవేశపెట్టవచ్చు.బుందెస్టాగ్‌లో చర్చలలో పాల్గొనేటప్పుడు పార్టీలకు కేటాయించే సమయం అవి సాధించిన ఓట్ల శాతం ఆధారంగా నిర్ణయిస్తారు.అతి పెద్ద ప్రతిపక్ష పార్టీకి ఎక్కువ సమయం దొరుకుతుంది.లిఖిత నిబంధనలు లేనప్పటికీ బుందెస్టాగ్ బడ్జెట్ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకే ఇచ్చే సంప్రదాయం అక్కడ ఉంది.మన దేశంలో ప్రధాన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు, వసతులు ఉంటాయి.ప్రధాన ప్రతిపక్ష నేతకు కేబినెట్ మంత్రి హోదా ఉంటుంది. సభలో సీట్ల కేటాయింపులో విపక్షానికి ప్రాధాన్యం దక్కుతుంది.పీఎస్, పీఏ సహా సిబ్బంది, అలవెన్సులతో పాటు ప్రోటోకాల్ కూడా వర్తిస్తుంది.సభలో చర్చల సందర్భంగా స్పీకర్ అనేక సందర్భాల్లో ప్రధాన ప్రతిపక్ష నేతను సంప్రదించడం ఆనవాయితీ.సభలో ప్రశ్నలు వేసే విషయంలో కూడా ప్రాధాన్యం ఉంటుంది.అయితే పవన్ కళ్యాణ్ వాఖ్యలకు కారణం జర్మనీ ఓటింగ్ విధానం. ఇది భారతదేశంలో ఓటింగ్ ప్రక్రియ కంటే చాలా భిన్నమైంది.జర్మనీలో ప్రతి ఓటర్ ఒకే బాలట్ పేపర్‌లో రెండు ఓట్లు వేస్తారు.

పార్లమెంటులో సగం సీట్లు స్థానిక ప్రతినిధుల కోసం కేటాయిస్తారు. మిగతా సగం పార్టీలకు కేటాయిస్తారు.బ్యాలట్ పేపర్‌లో సగ భాగంలో అభ్యర్థుల పేర్లుంటాయి, రెండో సగభాగంలో పార్టీల పేర్లుంటాయి.ఒక ఓటు అభ్యర్థికి, రెండో ఓటు పార్టీకి వేయాల్సి ఉంటుంది.ఏదైనా ఒక పార్టీ, అదే పార్టీకి చెందిన అభ్యర్థికి ఓటర్లు ఓటు వేయొచ్చు.. పార్టీకి వేసిన ఓటు ఒకరికి.. అభ్యర్థికి వేసిన ఓటు ఇంకొకరికి కూడా వేయొచ్చు.ఇవన్నీ పక్కన పెడితే అక్కడ ప్రతిపక్ష పార్టీలన్నిటిలోనూ ఎక్కువ శాతం ఓట్లు తెచ్చుకున్న పార్టీకి ప్రజల్లో, సభలో అనధికారికంగా ప్రధాన ప్రతిపక్ష హోదా ఉంటుంది.అందుకే పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్ జర్మనీకి వెళ్లాలంటూ వ్యాఖ్యలు చేశారు.

## నేడు ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం

ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను వారి ఆస్తులను రక్షించడంలో పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి మార్చి 1న ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు అనేక పౌర రక్షణ సంస్థల పనిని గౌరవిస్తుంది. సంఘాలను రక్షించడంలో, ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది.ప్రపంచ పౌర రక్షణ దినోత్సవాన్ని మొదటిసారిగా 1990లో అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ (ఐసిడిఓ) జరుపుకుంది. సంఘాలను రక్షించడంలో ప్రాణాలను రక్షించడంలో సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఈ రోజు గుర్తిస్తుంది.1931లో ఫ్రెంచ్ సర్జన్-జనరల్ జార్జ్ సెయింట్-పాల్ అసోసియేషన్ ఆఫ్ జెనీవా జోన్స్‌ను స్థాపించారు. అతను మొదటి ప్రపంచ యుద్ధం యొక్క భయాందోళనలచే తీవ్రంగా ప్రభావితమయ్యాడు మరియు యుద్ధ సమయాల్లో ప్రజలు రక్షణ పొందగలిగే భద్రతా మండలాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాడు.ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం అత్యవసర పరిస్థితుల నుండి ప్రజలను,సమాజాలను రక్షించడంలో చేపట్టిన పౌర రక్షణ చర్యల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ఇది ప్రభుత్వాలు, పౌర సమాజ సంస్థలు,వ్యక్తులు వారి సంసిద్ధత ప్రణాళికలను సమీక్షించడానికి, అంచనా వేయడానికి అభివృద్ధి కోసం ప్రాంతాలను గుర్తించడానికి అవకాశాన్ని అందిస్తుంది.

# పోసాని వైపు యూ టర్న్ తీసుకుందే

కడప, ఫిబ్రవరి 28, పోసాని కృష్ణమురళి మాటల రచయిత కావచ్చు. సినీ నటుడుగా ఆయన ప్రస్థానం సుదీర్ఘకాలమే. కానీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన మాట్లాడిన మటలు టీడీపీ, జనసేన క్యాడర్ లో నేటికీ రివ్వుమంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇంకా చర్యలు తీసుకోకపోతే ఎలా? ఇంత మెతక వైఖరి అయితే ఎలా అని టీడీపీ క్యాడర్ సొంత సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. జగన్ పై ప్రేమ ఉండొచ్చు. అభిమానం ఎక్కువగానే ఉండవచ్చు. కానీ ఇంత పరుషమైన పదజాలంతో మాట్లాడిన తీరు కేవలం టీడీపీ క్యాడర్ కే కాకుండా ఇతర పార్టీ నేతలకు కూడా ఏవగింపు కలిగించాయి. పోసాని కృష్ణ మురళి నాడు చేసిన కామెంట్స్ ను ఇప్పటికీ మరిచిపోలేక పోతున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోసాని కృష్ణమురళి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో తనను ఎవరూ పట్టించుకోరని అంచనా వేశారు.

తన మానాన తాను బతకవచ్చు అని బావించారు. అందుకే ధీమాగా ఉన్నారు. వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత అందరూ కొడాలి నానిని తర్వాత అరెస్ట్ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉన్నట్లుండి సీన్ పోసాని కృష్ణమురళి వైపు టర్న్ కావడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా పవన్ కల్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులపై పోసాని చేసిన వ్యాఖ్యలు అందరి మనోభావాలను కించపర్చే విధంగా ఉన్నాయి. మీడియా సంస్థల్లో ఇంటర్వ్యూల్లో కూడా పోసాని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం వారి ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. అందుకే కూటమి ప్రభుత్వం రాగానే ఏపీలోని నలుమూలల అన్ని పోలీస్ స్టేషన్లలో పోసాని కృష్ణమురళి పై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అయితే పోసాని తనవరకూ రాకపోవచ్చని భావించారు. ఫిలిం డెవలప్ మెంట్ ఛైర్మన్ గా ఆయన చేసిన వ్యాఖ్యలు సినీ ఇండ్రస్ట్రీని కూడా కించపర్చేలా మాట్లాడటంతో ఆయనకు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి మద్దతు కరువయింది. పోసాని కృష్ణమురళి అరెస్ట్ తో సానుభూతి వస్తుందని భావించినా అది ఆదిలోనే ఆవిరయింది. తెలుగుదేశం సోషల్ మీడియాలో పోసాని చేసిన కామెంట్స్ ను రీపోస్ట్ చేస్తూ ఇలాంటి వారిని అరెస్ట్ చేస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. పోసానిని కొన్ని గంటలుగా పోలీసులు ప్రశ్నిస్తున్నా సమాధానం చెప్పడం లేదంటున్నారు. మొత్తం మీద సినిమాల్లో డైలాగులు రాయడం వరకూ ఓకే.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఫలితం అనుభవించక తప్పదని సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి.సినిమా నటుడు పోసాని కృష్ణ మురళిని అరెస్టు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్ అయింది. ఏపీలో ఆయనపై మొత్తం 10కు పైగా కేసులు నమోదయ్యాయి.వైసీపీకి మద్దతుగా ప్రచారం చేసిన పోసాని కృష్ణమురళి ఆ పార్టీ అధికారంలోకి రావడంతోనే రెచ్చిపోయారు. చంద్రబాబు, పవన్, లోకేష్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ప్రత్యేకంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి మరీ తిట్టారు. అప్పుడే వైసీపీ ప్రభుత్వం ఆయనకు ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అప్పగించింది.

కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, పవన్ కల్యాణ్‌ను కించపరుస్తున్నారని జనసేన నేత జోగినేని మణి ఈ మధ్య కేసు పెట్టారు. పోసానిపై చర్యలు తీసుకోవాలని రెండు రోజుల క్రితం ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ ఘర్షణలకు కారణమవుతున్నారని అందులో పేర్కొన్నారు. పోసానిపై ప్రతి జిల్లాలో పోసానిపై కేసులు నమోదై ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈ కేసులు రిజిస్టర్ అయ్యాయి. గతంలో చంద్రబాబును దూషించారని తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ నవంబర్‌లో ఫిర్యాదు చేశారు. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు తీసుకున్నారు.

ఆయన నియామకాన్ని ప్రశ్నిస్తూ వ్యక్తిగతగా విమర్శలు చేశారు. దీనిపై పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో కేసు నోదు అయింది. ప్రాంతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడారని టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూటమి నేతలను తిట్టి, ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని శ్రీకాకుళం జిల్లా టీడీపీ నేత కలమట వెంకట రమణమూర్తి కూడా కేసు పెట్టారు. ఆయన ఫిర్యాదు మేరకు పాతపట్నం పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబును, పవన్ కల్యాణ్, లోకేష్‌ను వ్యక్తిగతంగా దూషించినందుకు కడప రిమ్స్ పీఎస్‌లో కేసు నమోదు అయింది. బాపట్ల, మంగళగిరి, అనంతపురం, చిత్తూరు జిల్లా యాదమరి, తిరుపతి జిల్లా పుత్తూరులో కేసులు రిజిస్టర్ అయ్యాయి.

# మండలిపై టీడీపీ ఫోకస్

గుంటూరు, పిబ్రవరి 28, ఏపీ శాసన మండలిలో వైసీపీ స్ట్రాంగ్‌గా ఉంది. దీంతో శాసన మండలిలో తమ సత్తా చాటేందుకు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యూహాలు రచిస్తూ వస్తోంది. అందులో భాగంగా వైసీపీకి చెందిన నలుగురు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించారు.ఎమ్మెల్సీ పదవులకు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణలు రాజీనామాలు చేశారు. వీళ్లు రాజీనామాలు చేసి నెలలు దాటుతున్నా మండలి ఛైర్మన్ ఇంతవరకూ ఆమోదించలేదు. మరోవైపు కూటమిలో ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్న నేతలు వెయిటింగ్ లిస్ట్ ఎక్కువగా ఉంది. ఇప్పటికే ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీట్లు ఎవరెవరి ఇవ్వాలో ఓ నిర్ణయానికి వచ్చారట. ఐదు సీట్లలో ఒకటి జనసేనకు ఇవ్వాబోతున్నారట.ఆ సీటులో నాగబాబు మండలికి వెళ్తారని అంటున్నారు. ఇక బీజేపీ కూడా ఓ ఎమ్మెల్సీ సీటు అడుగుతుందని చెబుతున్నారు. కమలం పార్టీకి ఇచ్చే సీటు రేసులో సోము వీర్రాజు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇక టీడీపీకి మిగిలేది మూడు స్థానాలు మాత్రమే. కానీ సైకిల్ పార్టీలో పదుల సంఖ్యలో నేతలు ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు.అందుకే నలుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాలు ఆమోదం పొందేలా స్కెచ్ వేస్తోందట టీడీపీ. ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణలు రాజీనామాలు ఆమోదించేలా మండలి ఛైర్మన్‌పై ఒత్తిడి తేవాలని ఫిక్స్ అయిందట.

అందుకోసం శాసనమండలి ఛైర్మన్ మీద అవిశ్వాస తీర్మానం పెట్టాలని భావిస్తోందట. దానికి వైసీపీలో ఉన్న అసంతృప్త ఎమ్మెల్సీలు కూడా మద్దతు ఇవ్వబోతున్నారట. అలా ఎమ్మెల్సీల రాజీనామాలు ఆమోదింపజేసి తమ పార్టీలోని ఆశావహుల ఆశలు నెరవేర్చాలని అనుకుంటుందట టీడీపీ.ఇక టీడీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరుచూరి అశోక్ బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడుల పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. ఈలోగా కొత్త నియామకాల ప్రక్రియ చేపట్టేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 20న పోలింగ్ జరగాల్సి ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కాబట్టి సంఖ్యాబలం బట్టి 5 సీట్లు కూటమి ఖాతాలోకే ఏకగ్రీవం కానున్నాయి.ఈ ఎమ్మెల్యే కోటాలో టీడీపీకి దక్కనున్న మూడు సీట్లలో చాన్స్ దక్కించుకునేందుకు టీడీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోటా ఖాళీల్లో అవకాశం దక్కకపోయినా..వైసీపీ సభ్యుల రాజీనామాలు ఆమోదం పొందాక అయినా తమకు అవకాశం వస్తుందని ఎదురు చూస్తున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు స్పీడప్ చేశారు ఆశావహులు. అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిసి తమ విజ్ఞప్తులు వినిపించారు పలువురు నేతలు.2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా, వివిధ కారణాలతో సీటు దక్కించుకోలేకపోయిన వారికి ఎమ్మెల్సీలుగా ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. నామినేటడ్ పదవులు, టీటీడీ పాలక మండలిలో చోటు దక్కని చాలామంది ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు.మాజీమంత్రులు జవహర్, దేవినేని ఉమా, పీఠాపురం టీడీపీ నేత వర్మ, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్, నల్లపాటి రాము మండలికి వెళ్లాలని ఆశపడుతున్నారు. గత ఐదేళ్లు ప్రతిపక్షంలో నారా లోకేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు ప్రభుత్వంపై శాసనమండలిలో గట్టి పోరాటం చేసిన వారినీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాలో మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్ధన్, బుద్ధావెంకన్న, అంగర రామ్మోహన్ ఉన్నారు. మూడు రాజధానుల బిల్లు శాసనమండలిలో ఆమోదం పొందకుండా వీరు గట్టిగా నిలబడ్డారు.ఇక ఎమ్మెల్సీలుగా తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ మరికొంతమంది ఆశావాహులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు రేసులో ఉన్నారు. దూదేకుల ముస్లిం కోటాలో అవకాశం కల్పించాలని నాగుల్ మీరా కోరుతున్నారు.ఇక ఈ మధ్యే టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణ, న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, మద్దిపట్ల సూర్యప్రకాష్, మాజీ ఎమ్మెల్యే రామానాయుడులు ఎమ్మెల్సీ సీటు ఆశిస్తున్నారు. పీతల సుజాత పేరు కూడా ప్రచారంలో ఉంది. ఇలా ఆశావహులు ఎక్కువగా ఉండటంతో..నలుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాల ఆమోదం కోసం ఒత్తిడి తెచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది టీడీపీ. ఫైనల్‌గా మండలి ఛైర్మన్ మీద అవిశ్వాసంతో ఆఖరి అస్త్రాన్ని వాడాలని ఫిక్స్ అయింది.

# ఫార్మ్ హౌజ్ లో కూర్చుని పాలన చెయ్యడం లేదు.



దోమలపెంట ఫార్మ్ హౌజ్ లో కూర్చుని పాలన చెయ్యడం లేదు. ప్రజధనాన్ని దుర్వినియోగం చేసే ప్రభుత్వం మాది కాదు. సహజ సిద్ధంగానే నేను పైలెట్ ను. యుద్ధ విమానాలు నడిపిన అనుభవం నాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జగన్ తో కుమ్మకై కృష్ణా జలాలను ఆంధ్రకు సమర్పించిన చరిత్ర బి.ఆర్.ఎస్ పాలకులది.. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్ట్ కు విద్యుత్ సరఫరా నిలిపినప్పుడు జగదీశ్ రెడ్డి ఎందుకు స్పందించ లేదు. బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగాన్ని భ్రష్టు పట్టించారు. హరీష్ రావు విమర్శలు అర్ధరహితం,

సంఘటనా స్థలి వద్దకు బి.ఆర్.ఎస్ నేతల పర్యటన ఆసాంతం రాజకీయ డ్రామా అని ఆరోపించారు. 1.81 లక్షలతో కట్టిన కాళేశ్వరం కూలిపోయినప్పుడు మీ గొంతులు ఎందుకు పెగల లేదు. 27,500 కోట్లు ఖర్చు పెట్టి పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ కింద ఒక్క ఎకరాకు నీరు అందించ లేక పోయారు. కార్మికులను సురక్షితంగా బయట పడేసేందుకు ఆధునిక పరిజ్ఞానం వినియోగిస్తున్నాం. ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడుతున్నారు. అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో టన్నెల్ బోరింగ్ మిషన్లు,డి వాటరింగ్ పునరుద్ధరణ జరుగుతొంది. రెండు-మూడు నెలల్లో ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ వుంటుందని అన్నారు.

# సారీలు.. గుడ్ బైలు... అయినా...

## ఆగని అరెస్ట్ లు

విజయవాడ, ఫిబ్రవరి 28, ఏపీలో పొలిటికల్ అరెస్ట్‌ల పర్వం కాస్త సినీ గ్లామరస్ వైపు టర్న్ తీసుకుంది. సినీ గ్లామర్‌తో వైసీపీ సానుభూతిపరులుగా..రెచ్చిపోయి అడ్డగోలుగా మాట్లాడినోళ్ల మీద ఫోకస్ పెట్టారు ఏపీ పోలీసులు.ఈ క్రమంలోనే కొన్నాళ్లుగా దెబ్బ మీద దెబ్బ అబ్బా అన్నట్లుగా మారిపోయింది సీన్. రెచ్చిపోయినోళ్లంతా సైలెంట్ అయిపోతూ వచ్చారు. సర్దుకునేవాళ్లు సర్దుకున్నారు. గతంలో చేసిన ఓవరాక్షన్‌పై కూటమి రియాక్షన్..వరుస అరెస్టులతో..అంతా గప్ చుప్ అయిపోయారు.సినీ గ్లామర్‌తో వైసీపీ సింపథైజర్స్‌గా పోసాని కృష్ణమురళి, ఆర్జీవీ, శ్రీరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడారని టీడీపీ క్యాడర్ చాలా సీరియస్‌గా ఉంది. వీళ్లంతా చంద్రబాబు ఫ్యామిలీని హద్దులు దాటి ట్రోలింగ్ చేశారని..అడ్డగోలుగా బూతులు తిడుతూ సోషల్ మీడియాలో వీడియోలు పెట్టారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంతో ఉన్నారు.ఈ క్రమంలోనే నాలుగైదు నెలలుగా పోసాని, శ్రీరెడ్డి, ఆర్జీవీ అరెస్ట్ అంటూ ప్రచారం జరిగింది. ఇంతలోనే శ్రీరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్తూ తనను వదిలేయాలని వేడుకుంది. ఇక పోసాని అయితే పాలిటిక్స్‌కు గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించారు. డైరెక్టర్ ఆర్జీవీ అయితే ఇక రాజకీయాల జోలికి వెళ్లనని చెప్పుకొచ్చారు.వీళ్లంతా సారీలు..గుడ్‌బైలు చెప్పడం..అదే టైమ్‌లో అరెస్టులపై కూటమి సర్కార్ కాస్త హడావుడి తగ్గడంతో ఇక తమను వదిలేసినట్లే అని వాళ్లు రిలాక్స్ అయ్యారు. కట్ చేస్తే ఆల్ ఆఫ్ సడెన్‌గా ఏపీ పోలీసులు హైదరాబాద్‌లోని పోసాని ఇంట్లో ప్రత్యక్షమయ్యారు. అబ్బా సాయిరామ్ ఎంత పనైపోయిందనుకున్న పోసాని ఆరోగ్యం బాలేదని కాస్త హడావుడి చేశారు. ఫైనల్‌గా అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో పోసానిని అరెస్టు చేశారు ఏపీ పోలీసులు.చంద్రబాబు ఫ్యామిలీలోని ఆడవాళ్ల మీద తిట్ల పురాణంతో పాటు..క్యారెక్టర్‌ను తక్కువ చేసి మాట్లాడారని పలు..ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లలో పోసాని, శ్రీరెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసుల్లో శ్రీరెడ్డికి ముందస్తు బెయిల్ వచ్చింది. పోసాని అయితే లేటెస్ట్‌గా నమోదైన కేసులో అరెస్ట్ కావాల్సి వచ్చింది. అయితే పవన్‌నుద్దేశించి పోసాని దారుణమైన పదజాలంతో పరుషంగా మాట్లాడారని వాదిస్తోంది జనసేన. వ్యక్తిగతంగా పవన్‌ను తిట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు జనసైనికులు. పవన్ ప్రెజర్ వల్లే పోసాని చుట్టూ ఉచ్చు బిగిసిందని..ఇక నెక్స్ట్ శ్రీరెడ్డి కార్నర్ అయిపోవడం పక్కా అన్న ప్రచారం జరుగుతోంది.ఇక డైరెక్టర్ ఆర్జీవీ ఇప్పటికే పోలీస్ విచారణకు హాజరయ్యారు. కేసులు కూడా ఫేస్ చేస్తున్నారు. ఆయన కూడా పవన్‌పై వెటకారంగా మాట్లాడటం, ట్వీట్లు చేయడం వంటివి మర్చిపోలేమంటున్నారు జనసైనికులు. ఆర్జీవీని కూడా అరెస్ట్ చేయాల్సిందేనన్న డిమాండ్లు వ్యక్తం చేస్తున్నారు. అయితే పోసాని అరెస్ట్ నేపథ్యంలో ఇక టీడీపీ క్యాడర్ డిమాండ్లలో భాగంగా మిలిగిలిపోయింది శ్రీరెడ్డి, ఆర్జీవీ ఇద్దరే. పొలిటికల్ లీడర్లలో వంశీ అరెస్ట్ అయిపోయింది. ఇక కొడాలినాని వంతు మాత్రమే మిగిలి ఉందంటున్నారు.రెడ్‌బుక్ అమలులో భాగంగానే పోసానిని అరెస్ట్ చేశారని..ఈ కక్ష పూరిత అరెస్ట్‌లను ఏపీ ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ అంటుంటే..చట్టప్రకారమే అరెస్టులు జరుగుతున్నాయని టీడీపీ అంటోంది. అధర్మంగా, దుర్మార్గంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరినీ ధర్మం శిక్షిస్తుందని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు..చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌తో పాటు వారి కుటుంబంలోని ఆడబిడ్డలను కూడా పోసాని ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడుతున్నారు. నోరుంది కదా అని నీచంగా వాగేవాళ్లకు ఏ గతి పడుతుందనేందుకు పోసాని కృష్ణమురళి అరెస్టే నిదర్శనమన్నారు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ఇదంతా సరే కానీ?ఒక డైరెక్టర్‌ను మాత్రం ఇంకా బొక్కలో వేయకుండా వదిలిపెట్టడంపై ప్రజలందరూ అసంతృప్తితో ఉన్నారంటున్నారు సోమిరెడ్డి. ఆయన ఇండైరెక్టుగా ఆర్జీవీని టార్గెట్ చేయడం ఆసక్తికరంగా మారింది.అప్పట్లో అడ్డగోలుగా మాట్లాడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు టీడీపీ నేతలు. పోనీలే అని ప్రభుత్వ పెద్దలు వదిలేద్దామనుకున్నా..క్యాడర్, లీడర్ల మాత్రం అస్సలు ఊరుకోవట్లేదట. దీంతో సినీ గ్లామర్‌తో రెచ్చిపోయిన మరో ఇద్దరు వైసీపీ సింపథైజర్స్‌తో పాటు ఓ కీలక నేత అరెస్ట్ ఎపిసోడ్ కూడా ఉంటుందని అంటున్నారు. కాకపోతే కాస్త ముందు వెనుక..కానీ టైమ్ చూసి వరుసపెట్టి అందరినీ బొక్కలో వేయడం పక్కా అని చెప్పుకొస్తున్నారు.




## అంబులెన్స్ బోల్తా రోగి, డ్రైవర్ కు గాయాలు

భీమడోలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న అంబులెన్స్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఘటనలో అంబులెన్స్ లో ప్రయాణిస్తున్న పేషెంట్తోపాటు అంబులెన్స్ డ్రైవర్ కు గాయాలైయాయి. ఈ ప్రమాదం భీమడోలు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగిని తాడేపల్లిగూడెం నుండి విజయవాడ తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్, అతని అసిస్టెంట్, రోగి బంధువు కు గాయాలయ్యాయి .. సమాచారం అందుకున్న 108 సిబ్బంది రోగిని, రోగి బంధువును విజయవాడ తరలించారు. అంబులెన్స్ డ్రైవర్, అసిస్టెంట్ను తాడేపల్లిగూడెం తరలించారు

## యూ ట్యూబ్ గ్రామం

## 6000 మంది జనాభాకు 1100 చానెల్స్

రాయ్ పూర్, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్) ఆ ఊళ్లోకి వెళ్తే ప్రతీ వీధిలోనూ ఎవరో ఒకరు కెమెరాలు పెట్టుకుని లేదో ఫోన్లతో వీడియోలు షూట్ చేస్తూ.. కంటెంట్ క్రియేషన్ లో కనిస్తారు. ఏ ఇంట్లో చూసినా ఓ యూట్యూబ్ స్టూడియో ఉంటుంది. ఎడిటింగ్ రూమ్ ఉంటుంది. అదేమి పెద్ద ఊరు కాదు.. చిన్న గ్రామం. పేరు తులసి. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఉంటుంది. వారంతా సోషల్ మీడియాకు.. యూట్యూబ్ కు బానిసలు కాలేదు. ఉపాధిగా మార్చుకున్నారు. ప్రతి ఒక్క కుటుంబం యూట్యూబ్ తో భారీగా సంపాదిస్తూ ఆర్థికంగా స్థిరపడ్డారు. ఛత్తీస్ ఘడ్ అంటేనే వెనుకబడిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలోని ఓ చిన్న గ్రామంలో యూట్యూబ్ విప్లవం రావడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఇద్దరు కుర్రాళ్లు మొత్తం మార్చేశారు. తలసి గ్రామం నుంచి ఇద్దరు కుర్రాళ్లు బాగా చదువుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఛత్తీస్ ఘడ్ గురించి అందరికీ తెలిసేలా చేయడానికి ఓ యూట్యూబ్ చానల్ పెట్టారు. దాంట్లో కంటెంట్ ను తమ ఊళ్లోనే రూపొందించేవారు. అయితే ఆ వీడియోలు పాపులర్ అయ్యేవి. ఇదేదో బాగుందని ఇతర యువకులు కూడా యూట్యూబ్ పై దృష్టి పెట్టారు. కానీ అక్కడే క్రియేటివ్ గా ఆలోంచించారు. విభిన్న రంగాల్లో తమ కంటెంట్ ఉండాలని.. ఎవరికి వారు కొత్తగా ఆలోచించి యూట్యూబ్ చానళ్లు ప్రారంభించారు.మొదట యూట్యూబ్ చానళ్లు ప్రారంభించిన కుర్రాళ్లు.. తమకు మాత్రమే చానళ్లు ఉండాలని అనుకోలేదు. ఈ రంగంలో ఎంత మంది అయినా సంపాదించుకోవచ్చని అందర్నీ ప్రోత్సహించారు. కుర్రాళ్లందరికీ ట్రైనింగ్ ఇచ్చారు. ఒక్కొక్కరు తమ క్రియేటివిటీని చూపించి సక్సెస్ అవుతూంటే మహిళలు కూడా బయటకు వచ్చి.. వారు కూడా వీడియోలు చేయడం ప్రారంభించారు. మహిళల వీడియోలు కూడా పాపులర్ అయ్యేవి. దీంతో ఇప్పుడు అక్కడ ప్రతి ఇంట్లో యూట్యూబ్ నుంచి వచ్చే సిల్వర్, గోల్డెన్ మెమెంటోలు కనిపిస్తూ ఉంటాయి. ఈ చానల్స్ లోవీడియో లు తీసేవారెవరూ బయటకు పోరు. వీలైనంత వరకూ తమ గ్రామంలోనే కంటెంట్ క్రియేట్ చేస్తారు. ఈ విలేజ్ మంచి పురోగతి సాధిస్తూండటంతో ప్రభుత్వం కూడా ఓ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను ఆ ఊళ్లో ఏర్పాటు చేసింది. కొత్తగా వచ్చే యువతరానికి శిక్షణ ఇస్తున్నారు. ఈ యూట్యూబ్ విప్లవం వల్ల ఉద్యోగాలు లేకుండా చెడుదారి పట్టే యువతకు ఇప్పుడు తీరిక లేకుండా క్రియేటివ్ గా ఉన్నారని.. చాలా వరకూ మెరుగుపడ్డారని సంతోషపడుతున్నారు. ఇప్పుడీ విలేజ్ దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది

## ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం

శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్లో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేసారు. శుక్రవారం ఏడో రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ కట్టర్లతో బోరింగ్ మెషీన్ శిథిలాల తొలగింపు జరుగుతోంది. బురద, మట్టిని లోకో డబ్బాల్లో నింపి రెస్క్యూ సిబ్బంది బయటకు పంపిస్తున్నారు. భారీ మోటార్లతో టన్నెల్ నుంచి సీపేజ్ వాటర్ పంపింగ్ జరుగుతోంది. గల్లంతైన కార్మికులకోసం అత్యాధునిక పరికరాలతో గాలింపు కొనసాగుతోంది.

## ఫాతిమా నగర్ ఆర్వోబీ త్వరలో పూర్తి

**హన్మకొండ ప్రజాబలం ప్రతినిధి**కాజీపేట్ ఫాతిమా నగర్లో నిర్మిస్తున్న ఆర్వోబీ బ్రిడ్జి పనులు త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అధునాతన యంత్రాలు, భారీ క్రేన్ల సహాయంతో బ్రిడ్జి పనులను అతివేగంగా నిర్మిస్తున్నారు.

# సేఫ్ ఇన్వెస్ట్ మెంట్ గా బంగారం



చూస్తుండగానే బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రేపో మాపో గోల్డ్ రేట్లు రూ. లక్ష దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దీంతో బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు చాలా మంది ఎదరుచూస్తున్నారు. బంగారానికి భారతీయులకూ విడదీయరాని బంధం ఉంది. బంగారం ఇప్పటికీ, ఎప్పటికీ దర్పానికి ప్రతీక. బలమైన ఫైనాన్షియల్ బ్యాకప్‌గానూ చెప్పుకోవచ్చు.వ్యక్తులకే కాదు, దేశాలకు, వివిధ ఆర్థిక సంస్థలకు కూడా బంగారం ఓ రిజర్వ్ మెకానిజం. అందుకే పుత్తడిని దాచుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఓ కల్చర్‌గా ఉంది.ఇంతకీ బంగారం పెట్టుబడుల్లో ఎన్ని ఆప్షన్స్ ఉన్నాయి? చీప్ అండ్ బెస్ట్ ఆప్షన్ ఏది? ఖరీదైన ఎంపికల వెంట ఎందుకు పడుతున్నాం? చరిత్రలో బంగారం ఇచ్చిన రాబడులు ఎలా ఉన్నాయిఒకప్పటిలాగా కాకుండా బంగారంలోనూ డిజిటల్ గోల్డ్, బాండ్స్ ఇలా రకరకాల పెట్టుబడి మార్గాలు పుట్టుకొచ్చాయి. మరి బంగారంపై పెట్టుబడి పెట్టొచ్చా అందులో ఉన్న రిస్క్ ఏంటి అనే విషయాలు తెలుసుకోండి.ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో బంగారాన్ని విలువైన ఆస్తిగా భావిస్తుంటారు. కేంద్ర బ్యాంకులు, సంస్థాగత పెట్టుబడిదారుల దగ్గరి నుంచి సాధారణ వ్యక్తులు కూడా బంగారాన్ని కోరుకుంటారు. దశాబ్దాలుగా భారతదేశం అతిపెద్ద వినియోగదారులలో ఒకటిగా బంగారమే ఉంది. ఈ పసుపు లోహం దేశ సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పండుగలు, శుభ సందర్భాలలోనే కాదు పెట్టుబడుల పరంగానూ బంగారమే మొదటి ఆప్షన్ గా ఎంచుకుంటారు. రానున్నది పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ అమ్మకాలు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి రూ. 80,000 కి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆప్షన్లు ఇవేభారత ప్రభుత్వం తరపున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన ప్రభుత్వ భద్రత. ఇది గ్రాముల బంగారంలో సూచించబడుతుంది మరియు భారతదేశంలోని బంగారం ధరతో ముడిపడి ఉంటుంది. ఇది వడ్డీ-బేరింగ్ బాండ్‌లు, సంవత్సరంలో రెండు వాయిదాలలో చెల్లించే 2.5% పీఏ వడ్డీని కలిగి ఉంటుంది. అయితే, అవి స్థిర పరిపక్వత కాలంతో వస్తాయి. ఈ సమయంలో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి.బంగారంలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన ఫండ్. ఈ నిధులు సాధారణ స్టాక్‌ల లాగానే పని చేస్తాయి. స్టాక్ మార్కెట్‌లో వీటి ద్వారా ట్రేడింగ్ జరుగుతుంది. బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా, మీరు బంగారాన్ని ఇంటర్నల్ గా పెట్టుబడి పెట్టాలనుకుంటే ఇవి ఎంచుకోవచ్చు. ఇవి కూడా మార్కెట్ హెచ్చుతగ్గులకు లోబడి ఉంటాయిబంగారంలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్ ఇవి. ఇవి గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటిఎఫ్‌లు) లేదా గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (గోల్డ్ ఎఫ్ఓఎఫ్‌లు) రూపంలో ఉంటాయి. భౌతిక బంగారాన్ని నిల్వ చేయడంలో ఇబ్బంది లేకుండా, ఎలక్ట్రానిక్‌గా పెట్టుబడి పెట్టవచ్చు. బంగారం ధరలపై ఇవి ఆధారపడి ఉంటాయి. ప్రత్యక్ష బంగారం ధర కారణంగా, గోల్డ్ ఈటిఎఫ్ హోల్డింగ్‌లపై పూర్తి పారదర్శకత ఉంటుంది. భౌతిక బంగారాన్ని కలిగి ఉండటం కంటే సురక్షితమైనది.ఆభరణాల వ్యాపారులు అందించే బంగారు పొదుపు పథకాలు తరచుగా సులభంగా, సౌకర్యవంతంగా అనిపిస్తుంటాయి. ఆభరణాల కొనుగోళ్లపై ఆకర్షణీయమైన తగ్గింపులు పొందొచ్చు. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా మీరు కొన్న సమయంలో ఉన్న ధరకే బంగారాన్ని పొందొచ్చుఅయితే, అవి ఇతర ఎంపికలతో పోలిస్తే అధిక ఛార్జీలతో వస్తాయి మరియు తక్కువ సౌలభ్యాన్ని అందిస్తాయి.మీరు ఉత్తమమైన బంగారం పెట్టుబడి మార్గాల కోసం చూస్తుంటే ముందుగా వాటి రిస్క్ ను అంచనా వేయడం చాలా ముఖ్యం. ముందుగా ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకోండి.. మీరు ఒక పండుగ సందర్భంగా ఆభరణాలను కొనుగోలు చేస్తుంటే, అది పెట్టుబడి కంటే వినియోగ వస్తువు అని గుర్తుంచుకోండి ? అయితే చివరికి అది ఒకటిగా ఉపయోగపడుతుంది. బంగారాన్ని కొని బాగుపడ్డ వాళ్లే కానీ, చెడిన వాళ్లు లేరని పెద్దలంటారు. కానీ ఎక్కువ ధరల వద్ద కొంటే, ఏ వస్తువైనా నష్టాలు చూడాల్సిందే. అందుకు బంగారం మినహాయింపేమీ కాదు.కానీ, గత కొన్నేళ్ల నుంచి బంగారం మంచి రాబడులు ఇస్తోంది. డిఫరెంట్ అసెట్ క్లాసెస్‌లో తనకి కూడా ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకుంది.నిఫ్టీతో పోలిస్తే బంగారం ఇచ్చిన వార్షిక రాబడి సగటు గత ఏడాది కాలంలో 30.7 శాతం, మూడేళ్ల కాలంలో 17.1 శాతం, ఐదేళ్లలో 14.3 శాతం, పదేళ్లలో 10.5 శాతంగా ఉంది.అదే సమయంలో నిఫ్టీ ఏడాదిలో 25.6 శాతం, మూడేళ్లలో 12.1 శాతం, ఐదేళ్లలో 16.3 శాతం, పదేళ్లలో 12.3 శాతం రాబడులు ఇచ్చింది.ఈ లెక్కన ఈక్విటీ మార్కెట్స్‌తో సరిసమానంగా... ఇంకా చెప్పాలంటే కొద్దిగా ఎక్కువ రాబడులు ఇచ్చింది బంగారం.

మార్కెట్లలో తీవ్ర ఆటుపోట్లు, నష్టాలు, ట్రేడింగ్ రిస్కులు, ఒత్తిడులను భరిస్తూ వచ్చిన రాబడుల కంటే సింపుల్‌గా 'ఇన్వెస్ట్ అండ్ ఫర్గెట్' పద్ధతిలోనే బంగారం మంచి రాబడులు ఇస్తోందని రుజువవుతోంది.చాలామందికి ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్స్, వాళ్లు అన్వేషించిన ఆప్షన్స్ తక్కువ ఉంటాయి. ముందుగా రియల్ ఎస్టేట్, బంగారం... తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మాత్రమే మనకు తెలుసు.అయితే, ఈ మధ్యే మెల్లిగా ఈక్విటీస్, డెరివేటివ్స్, మ్యూచువల్ ఫండ్స్ వైపు జనం అడుగులు వేస్తున్నారు. ఇప్పటికీ స్టాక్స్, ఫండ్స్‌లో రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం కేవలం 18.4 శాతం మాత్రమే.దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఈ మధ్యకాలంలో భారీగా పెరిగింది. తాజా గణాంకాల ప్రకారం ఈ సంఖ్య 17 కోట్లు దాటింది.పెట్టుబడిగా బంగారం గురించి ఆలోచించే వాళ్లకు మార్కెట్లో గోల్డ్ ఈటీఎఫ్స్, గోల్డ్ ఫండ్స్, గోల్డ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్, సావరిన్ గోల్డ్ బాండ్స్, డిజిటల్ గోల్డ్ లాంటి వివిధ ఎంపికలు ఉన్నాయి. పేర్లు వేరైనా వీటి లక్ష్యం దాదాపు ఒకటే.. మంచి రాబడులు ఇవ్వడం.ఈటీఎఫ్స్: ఇవి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్. బంగారాన్ని నేరుగా కొనుగోలు చేస్తాయి. ఇవి స్టాక్ మార్కెట్లో యూనిట్స్ రూపంలో ట్రేడ్ అవుతాయి. హెచ్‌డీఎఫ్‌సీ గోల్డ్ ఈటీఎఫ్, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్, ఐసీఐసీఐ ప్రూ గోల్డ్ ఈటీఎఫ్ వంటివి మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటిపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) పర్యవేక్షణ ఉంటుంది. ఫిజికల్ గోల్డ్‌కు ఉత్తమ ప్రత్యామ్నాయం ఇది.గోల్డ్ ఫండ్స్: గోల్డ్ ఈటీఎఫ్స్ సహా గోల్డ్ మైనింగ్, ట్రేడింగ్ వంటి వాటిలో ఈ ఫండ్స్ పెట్టుబడులు పెడతాయి. ఎస్బీఐ గోల్డ్ ఫండ్ వంటివి అందుబాటులో ఉన్నాయి.



## ఎన్సిసి ఉద్యోగిని ఆత్మహత్య

విజయవాడ ఆంధ్రప్రదేశ్ ఎన్సీసీ డిపార్టుమెంట్లో సూపరింటెండెంటుగా విధులు నిర్వహిస్తున్న కారుముడి విజయ లక్ష్మి(60) కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. భవానీ ఐలాండ్ సమీపంలో విజయ లక్ష్మి మృతదేహాన్ని గుర్తించిన భవానీపురం పోలీసులు బంధువులకు సమాచారం ఇచ్చి ప్రాథమిక వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు

## కొల్లాపూర్ లో జూపల్లి అనుచరుల వీరంగం




కొల్లాపూర్ బిఆర్ఎస్ ఎంఎల్సీ కవిత కొల్లాపూర్ పర్యటన సందర్భంగా ఫ్లెక్సీలు కడుతున్న బిఆర్ఎస్ నేత కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్ పై రాత్రి దాడికి కాంగ్రెస్ నాయకులు పాల్పడ్డారు. అయన రాత్రి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొంది, శుక్రవారం ఉదయం డిశ్చార్జ్ అయ్యారు. దాడి సందర్భంగా పోలీసులు చోద్యం చూస్తూ ఉండిపోయారు అని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గాయపడ్డ బిఆర్ఎస్ నాయకుడు పరమేష్ ను బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కాసేపటి క్రితం పరామర్శించారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కవిత హెచ్చరించారు.

# కుంభమేళలో 65 కోట్ల మంది... ఎలా లెక్కించారంటే..



లక్నో, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్) ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు,పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు.ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన డ్యాష్ బోర్డ్‌పై డిస్ ప్లే చేశారు.అయితే ఈ ఏఐ వ్యవస్థ రెండింటిపై ఆధారపడి భక్తులను లెక్కించింది. ప్రత్యేకమైన జోన్లను స్కాన్ చేసి.. ఒక్కో ఫ్రేమ్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను విశ్లేషించి.. రియల్ టైమ్ క్రౌడ్ పరిమాణాన్ని అంచనా వేయడానికి వివిధ రకాల కెమెరాల నుంచి ఇన్‌పుట్‌లను తీసుకుని క్రౌడ్ డెన్సిటీ మ్యాప్‌లను సృష్టించింది. ఇక మరొకటి ఏంటంటే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద కెమెరాలను ఉపయోగించి ప్రతి వ్యక్తి గుర్తించడం. ఈ గణాంకాలను పోలీసులు, అధికారులు, నిపుణులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. తొక్కిసలాటలు, బారికేడ్లను దాటుకుని పోవడం, రద్దీని నియంత్రించడం, భద్రతా ఉల్లంఘనలను గుర్తించడం చేశారు.

# ఏపి బడ్జెట్ కు కేబినెట్ ఆమోదం





అమరావతి 2025-26 వార్షిక బడ్జెట్ రూ.3.24లక్షల కోట్లకు రాష్ట్ర మంత్రివర్గం చంద్రబాబు నివాసంలో ఆమోదం తెలిపింది. అంతకుముందు కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతులను అందజేశారు. అనంతరం మంత్రులు బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. మంత్రి పయ్యావుల అసెంబ్లీలో, మంత్రి కొల్లు రవీంద్ర మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

# లోకల్ కే 85 శాతం క్లారిటీ ఇచ్చిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28,** ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికతపై క్లారిటీ ఇచ్చింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి అయిన నేపథ్యంలో స్థానికత కోటాను సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు ఇచ్చారు.ఇంజినీరింగ్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సుల్లో 85 శాతం సీట్లను తెలంగాణ స్థానిక విద్యార్థులకు కేటాయించనుంది. వీరినే రిజర్వ్ కోటాగా పేర్కొంది. మరో 15 శాతం అన్ రిజర్వ్ కోటాగా పరిగణించనున్నట్లు తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.అన్ రిజర్వ్ కోటా విషయంలోనూ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తెలంగాణలో కనీసం 10 ఏళ్లు నివసించినా? రాష్ట్రంలో పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, లేదా ఉద్యోగుల భాగస్వాములు పోటీ పడేందుకు అవకాశం కల్పించింది. ఈ కోటాలో తెలంగాణ స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాల్లో చదివిన వారు కూడా అర్హులని వివరించింది.తాజా నిర్ణయంతో ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యా కోర్సుల సీట్ల కేటాయింపులో ఏపి విద్యార్థులు పోటీ పడే అవకాశం తొలగించినట్లు అవుతుంది. ఫలితంగా సీట్లన్నీ స్థానిక తెలంగాణ విద్యార్థులకే దక్కే అవకాశం ఉంటుంది.స్థానికత విషయంలో చాలా రోజులుగా సందిగ్ధత నెలకొంది. ఇదే విషయంపై తెలంగాణ ప్రభుత్వం నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ నివేదిక ఆధారంగానే?. ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసిందినాన్ కోటా సీట్ల భర్తీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఈఏపీసెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలు కావాల్సి ఉండగా అది మార్చి 1కు వాయిదా పడింది. తెలంగాణలో దాదాపు 12వేలకు పైగా సీట్లను గత పదేళ్లుగా నాన్‌లోకల్ కోటాలో భర్తీ చేస్తున్నారు. వీటిలో ఎక్కువగా ఆంధ్రా విద్యార్థులతో భర్తీ చేస్తున్నారు. ఈ కోటా రద్దు చేయాలని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే? తాజాగా సవరణ ఉత్తర్వులను జారీ చేసింది.ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వులతో ఈఏపీసెట్ దరఖాస్తుల ప్రక్రియకు లైన్ క్లియర్ అయింది. దరఖాస్తుల స్వీకరణపై అధికారులు మరో ప్రకటన చేసే అవకాశం ఉంది. మార్చి 1వ తేదీ నుంచే మొదలయ్యే ఛాన్స్ ఉంది. ఇక ఈసారి నాన్ లోకల్ కోటా లేకపోవడంతో ఏపీ విద్యార్థులు.. తెలంగాణలోని కాలేజీల్లో ఎంత మేరకు చేరతారనే సందేహాలు కూడా ఉన్నాయి.

# ఎండోమెంట్స్ పరిధిలోకి భాగ్యలక్ష్మి టెంపుల్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28,** పాతబస్తీలోని ఛార్మినార్‌ను ఆనుకుని ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం అంటే తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ హిందువుకూ ఓ సెంటిమెంట్. మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటైన ఆలయం కావడం వల్లనో, లేక కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవతగా పేరొందడం వల్లనో, భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం దర్శానికి నిత్యం భక్తులు భారీగా తరలివస్తుంటారు.

అంతేకాదు బిజెపి కేంద్ర పెద్దలు అమిత్ షా, నడ్డా వంటి కీలక నేతలు సైతం హైదరాబాద్ వచ్చారంటే తప్పకుండా ఛార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోకుండా వెళ్లరు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం బిజెపి నేతలకు ఆనవాయితీగా వస్తోంది. అంతేకాదు ఇటీవల కాలంలో పొలిటికల్ పార్టీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లకు, ప్రమాణాలకు భాగ్యలక్ష్మి ఆలయం వేదికగా మారింది. అంతలా హిందువుల సెంటిమెంట్ ఈ ఆలయంతో పెనవేసుకుని ఉంది. హిందూ, ముస్లింల ఐక్యతతోపాటు, మత విద్వేషాలు చెలరేగకుండా చూడాల్సిన సున్నితమైన ప్రదేశం కూడా ఈ భాగ్యలక్ష్మి ఆలయం. ఇంతలా ప్రధాన్యత ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం తాజాగా దేవాదాయశాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. ఇకపై హైదరాబాద్ పాతబస్తీలో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ దేవాదాయశాఖ పరిధిలోకి రానుంది. ఈ మేరకు దేవాదాయ శాఖను ట్రైబ్యూనల్ ఆదేశిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.భాగ్యలక్ష్మి ఆలయ చరిత్ర గురించి మాట్లడుకుంటే..1960 సంవత్సరంలో చార్మినార్ వద్దనున్న ఈ అమ్మవారి ఆలయ పరిధిలో బస్సు ప్రమాదం జరగడంతో అమ్మవారి విగ్రహం కూలిపోయింది. స్థానిక భక్తులు విరాళాలు సేకరించి అమ్మవారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారు. అంతకుముందు పోచమ్మ పేరుతో ఉన్న అమ్మవారి పేరును అప్పటి నుంచి భాగ్యలక్ష్మి అమ్మవారిగా మార్చారు. అలా నాటి నుంచి ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసే మహంత్ రామ్‌చంద్ర దాసు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్ మోహన్ దాసు అనే వ్యక్తిని పూజారిగా నియమించారు. టెంపుల్ ట్రస్టీ మీద గతంలో ఉన్న సుప్రీంకోర్టు తీర్పు కారణంగా హెరిడెటరీ ట్రస్టీ ఆర్డర్స్‌తో ఆలయాన్ని తన ఆధీనంలోకి తీసుకొని ఆదాయాన్ని రాజ్ మోహన్‌దాసు ఒక్కరే అనుభవిస్తూ వచ్చారు. దీనిపై మహంత్ రామ్‌చంద్ర దాసు కుమార్తె భాగ్యలక్ష్మి ఆలయం అజామాయిషీ చేస్తున్న వారిపై కోర్టును ఆశ్రయించారు. కోట్లాది రూపాయాల ఆలయ నిధులను ప్రస్తుత నిర్వహకులు దుర్వినియోగం చేస్తున్నట్టు సాక్షాధారాలను కూడా ట్రైబ్యూనల్ దృష్టికి తీసుకెళ్లడంతో భాగ్యలక్ష్మి ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించాలని తాజాగా తీర్పు ఇచ్చినట్టు దేవాదాయశాఖ అధికార వర్గాల సమాచారం.ప్రస్తుతం ఉన్న భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ బాధ్యతను మహంత్ మనోహర్ దాసు, మహంత్ రామ్‌చంద్రదాసు నుంచి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోనుంది. 1960 దశకం నుంచి వీరు ఆలయ నిర్వహణ భాధ్యతలు చూస్తున్నారు.

ఇప్పుడు నిర్వహణ బాధ్యతలను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆలయానికి తక్షణమే ఈఓను నియమించి ఆలయంలో ఎటువంటి అవకతవకలులేకుండా , అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్ళాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ట్రైబ్యునల్ ఆదేశించింది.

ఈ ఆలయ ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదులపై కోర్టు విచారణ అనంతరం ఈ ఆదేశాలు జారీ అయినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇప్పటి వరకూ ఆలయ ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలను సేకరించడంతోపాటు భక్తుల విరాళాలు, నిధుల దుర్వినియోగంపై విచారణ జరపడంతోపాటు, ఒకవేళ అవకతవకలు జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబ్యునల్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## నార్సింగి దగ్గర కొత్త ఎగ్జిట్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28,** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడానికి ఓఆర్ఆర్‌ను నిర్మించారు. ఇప్పుడు ఔటర్ పైనా ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించడానికి హెచ్‌ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా ఎగ్జిట్ పాయింట్‌ను నిర్మిస్తోంది.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. అటు ఓఆర్ఆర్ అవతల వెస్టర్న్ హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఫలితంగా ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయి. ఈ కష్టాలను తగ్గించడానికి హెచ్‌ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. నానక్‌రామ్‌గూడ ఇంటర్ ఛేంజ్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించే ప్రయత్నం చేస్తోంది.వాహనాల రద్దీని తగ్గించడానికి కొత్త ఎగ్జిట్‌ను నిర్మిస్తున్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేసిన సూచనల ప్రకారం.. నానక్‌రామ్‌గూడ ఇంటర్ ఛేంజ్ దాటిన తర్వాత, నార్సింగి టోల్ ప్లాజా ముందు కొత్త ఎగ్జిట్‌ను నిర్మిస్తున్నారు. దీని నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయింది, మార్చిలో దీనిని ప్రారంభించాలని హెచ్‌ఎండీఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.కొత్త ఎగ్జిట్ లక్ష్యం రద్దీని తగ్గించడం అని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గచ్చిబౌలి నుండి నార్సింగి వరకు ఉన్న మార్గంలో.. నార్సింగి ఇంటర్ ఛేంజ్ రోటరీ దగ్గర తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. అటు కోకాపేట వద్ద కూడా అదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా వాహనాల రద్దీని తగ్గించేలా నిర్మాణాలు చేపడుతున్నారు.జూలై 2023లో నార్సింగి ఇంటర్ ఛేంజ్‌ను ప్రారంభించారు. దీనిద్వారా ప్రయాణం సులభమైంది. వేలాది మంది ప్రయాణికులకు ఉపశమనం కలిగించింది. ఇది నార్సింగి, మంచిరేవుల, గండిపేట వంటి ప్రాంతాలను కలుపే కీలక జోన్‌గా మారింది. మరోవైపు విమానాశ్రయం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ వంటి ప్రాంతాలకు కూడా ఇక్కడి నుంచి తొందరగా చేరుకోవచ్చు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు భారతదేశంలోని పొడవైన రింగ్ రోడ్లలో ఒకటి. ఇది 8 లేన్ల రహదారి. హైదరాబాద్ నగరం చుట్టూ 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ రహదారి నిర్మాణానికి సుమారు రూ. 6,696 కోట్లు ఖర్చు అయింది. 2012 డిసెంబర్‌లో దీన్ని ప్రారంభించారు. ఇది నగర శివార్లలోని ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.

# 8 మంది ప్రాణాలపై ఆశ లేనట్టేనా

**మహబూబ్ నగర్‌ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28,** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో పనులు నిర్వహిస్తుండగా గత శనివారం ఉదయం సొరంగం పైకప్పు కూలిపోయిన విషయం తెలిసిందే.

ప్రమాదం సమయంలో యాభై మంది వరకు కార్మికులు అందులో పనిచేస్తుండగా.. అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే, వారిలో గురుప్రీత్ సింగ్, సన్నీ సింగ్, మనోజ్ కుమార్, శ్రీనివాస్, సందీప్ సాహూ, అనుజ్ సాహూ, సంతోశ్ సాహూ, జక్తాజస్ అనే ఎనిమిది మంది టన్నెల్ లోనే చిక్కుకని పోయారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు ఆరు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ టీం, ర్యాట్ హోల్ మైనర్స్ చెప్పున్న దాని ప్రకారం.. టన్నెల్ చివరి భాగంలో పరిస్థితులు అత్యంత భయానకంగా ఉన్నాయి. ఎటు చూసినా మట్టి, బురద, శిథిలాలే తప్ప ఆ ఎనిమిది మంది జాడ కనిపించలేదు. పైకప్పు కూలిన ప్రాంతం నుంచి టన్నెల్ 500 మీటర్ల వరకు మట్టి, బురద నీటితో ఊబిలా మారింది. టన్నెల్ ఎత్తు 10.2 మీటర్లు కాగా.. ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు 9.2 మీటర్ల ఎత్తులో మట్టి దిబ్బలు ఉన్నాయి. ప్రమాదంలో గల్లంతైన ఎనిమిది మంది చనిపోయి టన్నెల్ మిషన్ చుట్టూ బురదలో కూరుకుపోయి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలాఉంటే.. కూలిన ప్రాంతంలో శిథిలాలను, మట్టిని తొలగిస్తే పైనుంచి మరింత మట్టి కూలే ప్రమాదం ఉందని రెస్క్యూ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి భయానకరంగా ఉంది. గంటకు కనీసం 5వేల నుంచి 10వేల లీటర్ల వరకు నీరు వస్తుండటంతో రెస్క్యూ చేపట్టడం అతిపెద్ద సవాలుగా మారింది. నీటిని పవర్ ఫుల్ మోటార్లతో తోడేస్తున్నా ఊబిలా మారిన బురదను తొలగించే పరిస్థితి కనిపించడం లేదు. ఈ టన్నెల్ లోపల ఆక్సిజన్ కూడా అందడం లేదని, ఊపిరి తీసుకోవడమూ కష్టమవుతోందని సిబ్బంది చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టన్నెల్ లో గల్లంతైన వారు ప్రాణాలతో బయటపడే ఛాన్స్ లేదని అంచనా వేస్తున్నారు.

మరో వైపు టన్నెల్ ప్రమాదంపై ꞉ఖీూ ఓవరాక్షన్ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైరయ్యారు. శ్రీశైలం పవర్ ప్లాంట్ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు చనిపోతే బీఆర్ఎస్ నేతలు ఎందుకు పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎస్-ఎల్‌బీసీ ప్రమాదం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోతే.. కనీసం అక్కడకు కేసీఆర్ వెళ్లలేదని మంత్రి అన్నారు. మాసాయిపేటలో చిన్నారులు ప్రాణాలు కోల్పోతే కేసీఆర్ కనీసం అడుగు కదపలేదని చెప్పారు. ఇప్పుడు కావాలనే ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నిపుణులతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. కూలిపోయిన మట్టిని త్వరగా త్వరగా తీసివేస్తాం. మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అవుతుంది. రెండు మూడు నెలల్లో ఈ టన్నెల్ ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కంప్లీట్ చేస్తాం. ఈ ఘటనకు ప్రధాన కారణం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వమే. వాటర్ డివాటరింగ్ కు కనీసం విద్యుత్ ప్రొవైడ్ చేయలేని చేతకానితనం బీఆర్ఎస్ ప్రభుత్వానిది' అని మంత్రి ఫైరయ్యారు.హరీష్ రావు మీ సలహాలు మాకు అవసరం లేదు. మీ కన్నా పెద్ద నిపుణులు టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేస్తున్నారు. తెలంగాణలో జేబులు నింపుకోవడానికి కేసీఆర్ ఇరిగేషన్ శాఖను నాశనం చేశారు. దేవాదుల సీతారాం ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు..? ఇవాళ బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ అబద్ధం. ఎస్ఎల్‌బీసీ గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల వాటర్ వస్తుంటే కూడా పనులు వదిలిపెట్టి పోయారు. టన్నెల్ ఘటనపై అబద్ధపు మాటలు మాట్లాడటం నేను ఖండిస్తున్నా. ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి హరీష్ రావుకు సిగ్గుండాలి' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే లోపలికి అనుమతించకుండా నియంత పాలన చేశారు.

1.81 లక్ష కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టులన్ని నిరూపయోగంగా మారాయి. పూర్తిగా ఇరిగేషన్ ను నాశనం చేసిన ఘనత కేసిఆర్ దే. గతంలో శ్రీశైలం ఎడమ జల విద్యుత్ కేంద్రం దగ్గర ఇలాంటి ఘటన జరిగితే లోపలికి ఎవరిని అనుమతించలేదు. ఆరోజు ఆ ఘటనను చూడడానికి వెళుతున్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని మధ్యలోనే అరెస్టు చేశారు. కాళేశ్వరంలో ఆరుగురు చనిపోతే దానికి మీరు ఎవరు జవాబు చెప్పలేదు. పాలమూరు రంగారెడ్డిలో పంపు కూలి ఆరుగురు చనిపోతే కనీసం దీనిపై క్లారిటీ ఇవ్వలేదు. 25 మంది పిల్లలు కేసీఆర్ ఫామ్ దగ్గర చనిపోతే పట్టించుకున్న నాథుడే లేడు' అని మంత్రి చెప్పుకొచ్చారు.

## పింక్ బుక్ అమలు చేస్తాం

నాగర్ కర్నూల్ జిల్లా సింగోటంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు పై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు.ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎంత పెద్ద నాయకులైనా, అధికారులనైనా ఎవరిని వదిలిపెట్టం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకు కూడా టైం వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం. మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారు. చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదు. కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారు. తమ మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం ? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు ? కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారు.

# 3 సీట్ల కోసం 10 మంది పోటీ

**వరంగల్/ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 28** తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు రేసు ఇంట్రెస్టింగ్‌గా మారింది. అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగా నాలుగు ఎమ్మెల్సీ సీట్లు కాంగ్రెస్‌కు దక్కే ఛాన్స్ ఉంది. వీటిలో ఒకటి మిత్రపక్షాలైన సీపీఐ లేదా ఎంఐఎంకు ఇవ్వాలని డిసైడ్ అయిందట కాంగ్రెస్ పార్టీ. ఇక మిగిలిన మూడు సీట్లకు పదుల సంఖ్యలో ఆశావహులు ఉన్నప్పటికీ..ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై హస్తం పార్టీ పెద్దలు ఒక స్పష్టతకు వచ్చినట్లు టాక్ నడుస్తోంది.సామాజిక సమీకరణాల ఆధారంగా మూడు సీట్లను భర్తీ చేయబోతున్నారట. ఇందులో ఒకటి మాత్రం గన్ షాట్‌గా అద్దంకి దయాకర్‌కు దక్కనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అద్దంకి దయాకర్‌కు ఇప్పటికే రెండు, మూడు సార్లు అవకాశాలు మిస్ కావడంతో ఈ సారి ఆయనకు బెర్త్ పక్కా అన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో నడుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో సీటు దక్కకున్నా..పార్లమెంట్ ఎన్నికల్లో సీటు రాకున్నా..ఆఖరికి ఒకసారి ఎమ్మెల్సీ ఛాన్స్ మిస్ అయినా..అద్దంకి పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. అందుకే ఈ సారి అద్దంకి దయాకర్‌కు ఎట్టి పరిస్థితిల్లో చాన్స్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుబడుతున్నట్లు పార్టీ వర్గాల టాక్.ఇక రెండో ఎమ్మెల్సీ సీటును సీఎం రేవంత్ పొలిటికల్ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డికి దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

వేం నరేందర్ రెడ్డి సీఎంకు పొలిటికల్ వ్యవహారాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. గతంలో టీడీపీలో ఉన్నప్పుడు కూడా వేంకు ఎమ్మెల్సీ సీటు కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారు. ఈ సారి పార్టీ తరఫున అవకాశం ఉంది కాబట్టి వేం నరేందర్ రెడ్డికి ఇప్పించుకోవాలని చూస్తున్నారట. అయితే వేంను రాజ్యసభ పంపించాలని గతంలో భావించారు.ఆయన మాత్రం ఢిల్లీ వెళ్లేందుకు ఇంట్రెస్ట్ చూపడం లేదట. దీంతో వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి స్టేట్ పాలిటిక్స్‌లో ఆయన సేవలను వాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. కాంగ్రెస్‌కు దక్కే మూడో సీటు కచ్చితంగా మహిళకే ఇవ్వాలని పార్టీ డిసైడ్ అయిందట. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన విజయా భాయి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరంకు చెందిన పారిజాత నర్సింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బంద్రు శోభారాణి వంటి నేతలు ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు.కానీ ఎస్టీ సామాజికవర్గానికి చెందిన విజయా భాయి..రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పారిజాత నర్సింహారెడ్డిలో ఒకరికి చాన్స్ ఇవ్వొచ్చంటున్నారు. అయితే రాజ్యసభ సీట్లలో ఇప్పటికే మిగతా సామాజిక వర్గాలకు ఛాన్స్ ఇచ్చారు. దాంతో ఎమ్మెల్సీగా రెడ్డి సామాజికవర్గం నేతకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారట. ఏదైనా అనివార్య కారణాలతో వేం నరేందర్‌రెడ్డికి చాన్స్ మిస్ అయితే పారిజాత నర్సింహారెడ్డికి బెర్త్ దక్కనుందంటున్నారు. అదే జరిగితే మరోసీటు బీసీ నేతకు దక్కవచ్చు. ఏదేమైనా మూడు ఎమ్మెల్సీల్లో ఒకటి అద్దంకి దయాకర్ పోగా మిగిలిన రెండింటిలో..వేం నరేందర్‌రెడ్డి, విజయాబాయ్, పారిజాత నర్సింహారెడ్డిలలో ఎవరికి అదృష్టం దక్కనుందనేది చర్చనీయాంశంగా మారింది.

ఈ సారైనా పోటీ చేస్తారా

తెలంగాణ మళ్లీ పొలిటికల్ హీట్ మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించింది ఎన్నికల సంఘం. దీంతో తెలంగాణలో ఐదు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అన్నింటినీ అధికార పార్టీ దక్కించుకుంటుందా? కారుకి ఏమైనా ఛాన్స్ ఇస్తుందా? ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఎత్తులకు కేసీఆర్ చిత్తవుతారా? పొలిటికల్ సర్కిల్స్‌లో దీనిపై చర్చ జోరుగా సాగుతోంది.ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ చేశాయి. దీనికి కావల్సిన సంఖ్యా బలం బీజేపీ వద్ద లేదు. దీంతో అధికార కాంగ్రెస్ -బీఆర్ఎస్ మధ్య పోటీ షురూ అయ్యింది. ఎమ్మెల్యే కోటా నుంచి ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో అధికార పార్టీ నుంచి చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. తమకు తెలిసిన వారి ద్వారా లాబీయింగ్ చేసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. తెలంగాణలో ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. వారిలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ ఉన్నారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన మల్లేశం గతేడాది అధికార పార్టీలో చేరిపోయారు. ఇక రియాజుల్ హసన్ మజ్లిస్ నేత. మిగిలిన వారంతా బీఆర్ఎస్‌కి చెందిన నేతలే ఉన్నారు.ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని ఒక్కసారి పరిశీలిస్తే.. అధిక సీట్లు అధికార కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకోనుంది. ఒక్క స్థానం ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. తమ స్థానాన్ని తమకే ఇవ్వాలని మజ్లిస్ పట్టుబడితే ఆ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఇక ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి అధికార పార్టీ నుంచి పలువురు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.రెడ్డి సామాజికవర్గం నుంచి జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కమ్మ సామాజికవర్గం నుంచి కుసుమ కుమార్, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి సునీతారావు పేరు ఉన్నాయి. బీసీ సామాజికవర్గం నుంచి మధుయాష్కీ, చరణ్ కౌశిక్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, వజ్రేష్ యాదవ్ పేర్లు బయటకు వచ్చాయి.మైనారిటీ నుండి ఫహీం ఖురేషి, అజారుద్దీన్, షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ సామాజికవర్గం నుంచి సంపత్ కుమార్, అద్దంకి దయాకర్, ఎస్టీ సామాజికవర్గం నుంచి బెల్లయ్య నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఉన్నారు. అంతా అనుకూలిస్తే కేవలం మూడు లేదా నాలుగు వర్గాల ఒకొక్కరి పేరు మాత్రమే ఫైనల్ కానుంది.ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిపోయారు. వారితో కలుపుకుని బీఆర్ఎస్ సంఖ్య 38 మందికి చేరుకోనుంది.

పార్టీని వీడిన వారంతా అధికార పార్టీకి మద్దతు ఇవ్వడం ఖాయం. ఎందుకంటే మారిన పది మంది ఎమ్మెల్యేలపై ఇప్పటికే కారు పార్టీ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. ఈ క్రమంలో ఒక్క ఎమ్మెల్సీ స్థానానికే పరిమితం కానుంది.అలాకాకుండా రెండో స్థానానికి మరొక అభ్యర్థిని రంగంలోకి దించుకుందా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విషయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండబోతోంది? ఒకవేళ ఒక్క సీటు ఎవరికి ఇవ్వనున్నారు? బీసీలకు ప్రయార్టీ ఇస్తారా? సత్యవతి రాథోడ్‌కు మళ్లీ ఛాన్స్ ఇస్తారా? కేసీఆర్ మదిలో ఏముందో

# హాట్ హాట్ సీజన్ లో అందాల పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28 మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన , అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది.ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకలకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు.ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది.గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు.మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

# నెలకు 4 వేల కోట్ల పెంచేది ఎలా....

**హైదరాబాద్/ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28,** తెలంగాణ ఆర్థిక కష్టాలను క్లియర్ కట్‌గా బయటపెట్టారు సీఎం రేవంత్. నెలవారీ రాష్ట్రంలో వస్తున్న ఆదాయం ఎంత, దేనికి ఎంత ఖర్చవుతుంది?.. అభివృద్ధి, సంక్షేమానికి నిధులపై మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకు 18వేల 500కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అయితే.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, ప్రభుత్య ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా 13వేల కోట్లు ఖర్చవుతుందన్నారు సీఎం. మిగతా ఐదు వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి చేయాలని చెప్పారు. రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులు.. హామీల అమలుకు మరో 4వేల కోట్లు ఉంటే బిందాస్‌గా పనిచేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్.తెలంగాణలో మరో 4వేల కోట్ల ఆదాయం పెంచేందుకే తాము కసరత్తు చేస్తున్నామంటున్నారు సీఎం రేవంత్. జీఎస్టీ వసూళ్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ వసూళ్లు మొన్నటి వరకు కాస్త నెమ్మదించినా.. ఈ ఏడాది నుంచి వాటిపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టడంతో వసూళ్లు పెరిగాయి. అలాగే ప్రాపర్టీ ట్యాక్స్‌లు, ఇసుక అక్రమ రవాణా కట్టడి, ఎల్ఆర్ఎస్‌ల లాంటి వాటిపైనా దృష్టి పెట్టడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఇటీవల బీర్లపై ధరలు పెంచడంతో.. ఎక్సైజ్‌శాఖ నుంచి ఆదాయం పెరుగుతోంది. వీటికి తోడు కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు, ఆర్థిక సాయం, అభివృద్ధి పనులకు నిధులను సాధించడంపై కూడా సీఎం పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ప్రధాని మోదీని మరోసారి కలిశారు సీఎం రేవంత్. రాష్ట్రంలో సమస్యలు వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరుగ్యారంటీలు అమలుతో పాటు.. అభివృద్ధి, సంక్షేమానికి ఎటువంటి లోటు రాకుండా ఉండాలంటే.. నెలకు దాదాపు 10వేల కోట్లు అవసరమని సీఎం భావిస్తున్నారు. ఇందుకు.. వివిధ రూపాల్లో ఆదాయం పెంచుకోవడం తప్ప.. ప్రభుత్వానికి మరో ఆప్షన్ లేదు. అందుకే ఖజానాపై ఫోకస్ పెట్టి.. నిధుల వేటలో ఉంది తెలంగాణ సర్కార్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రత్యేక ఆర్థిక విధానాలతో భారీగా విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తోంది. ఈ కారణంగానే.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ రూ.16.5 లక్షల కోట్లు నమోదు అవుతుందని అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రపంచ స్థాయి నగరంగా ఉన్న హైదరాబాద్ వాటానే అధికం. ఇక్కడి నుంచి తయారవుతున్న ఐటీ ఉత్పత్తులు, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ ఉత్పత్తులు భారీ స్థాయిలో దేశ, విదేశాలకు ఎగుమతి అవుతూ ఉంటాయి. ఇవే ఇక్కడ సంపద సృష్టిలో కీలక రంగాలుగా ఉన్నాయి. హైదరాబాద్ ఐటీ రంగం అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ టెక్ సంస్థల నుంచి మంచి పెట్టుబడుల్ని ఆకర్షిస్తుంది.

# గాంధీభవన్ లో నో బ్యానర్స్....

**హైదరాబాద్/ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28,**తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ కేడర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్‌ను హైకమాండ్ నియమించిన సంగతి తెలిసిందే. అయితే.. మీనాక్షి నటరాజన్.. హైదరాబాద్ విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా.. పార్టీ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ఉన్న గాంధీ భవన్‌లో ఇకపై ఎలాంటి బ్యానర్లు గానూ, కటౌట్లు గానీ, ఫ్లెక్సీలు గానీ ఏర్పాటు చేయవద్దని కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు.. పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.అయితే.. గాంధీ భవన్ ఆవరణలో పార్టీ అగ్రనేతలైన సోనియా గాంధీతో పాటు రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే కనిపించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ఆవరణలో ఉన్న ఇతర నేతల ఫొటోలు, కటౌట్లను సిబ్బంది వెంటనే తొలగించేశారు. మీనాక్షి నటరాజన్ రావటానికి ముందే కఠిన నిర్ణయంతో వస్తున్న నేపథ్యంతో.. ఆమె వచ్చిన తర్వాత గాంధీ భవన్ రూపు రేఖలు మారనున్నాయన్న చర్చ మొదలైంది. అయితే.. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీంలో ముఖ్యమైన లీడర్‌గా పేరుపొందగా.. ఆమె పని తీరు కూడా ప్రత్యేక శైలిలో ఉంటుందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్‌లో కొంత కాలంగా కొన్ని లుకలుకలు ఉన్నట్టుగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో.. హైకమాండ్ మీనాక్షి నటరాజన్‌ను రంగంలోకి దింపినట్టు తెలుస్తోంది గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ హాజరుకానున్నారు. అలాగే.. పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు సీనియర్లు కూడా హాజరు కానున్నారు.పార్టీ ఇంఛార్జ్‌గా నియామకం అయిన తర్వాత తొలిసారి గాంధీ భవన్‌కు వస్తున్న మీనాక్షి నటరాజన్‌కు ఘన స్వాగతం పలికేందుకు పార్టీలోని నేతలంతా సమాయత్తమవుతోన్నారు. ఈ నేపథ్యంలోనే.. మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా గాంధీ భవన్ మొత్తం భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్లతో నింపేయవద్దని.. అలాగే శాలువాలు, బోకేలు తీసుకురావద్దంటూ నేతలు, శ్రేణులకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు..

విజయవాడ, ఫిబ్రవరి 28, 2025-26 ఆర్థిక సంవత్సరానిక గాను ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఏపీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో విద్యా, మున్సిపాల్టీలు, తెలుగు భాషాభివృద్ధి వంటి అంశాలపై కీలక విధాన నిర్ణయాలు ప్రకటించారు. ఇకపై అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని మంత్రి ప్రకటించారు. ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించడంతో స్థానిక సంస్థలకు విద్యుత్ ఛార్జీల భారం తగ్గుతుందని అన్నారు. కేంద్రీకృత బిల్లుల చెల్లింపుల విధానం నుంచి మున్సిపాల్టీలకు విముక్తి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. 2024 ఏప్రిల్ నెల నుంచి తమ బిల్లులను తామే చెల్లింపులు జరుపుకునేలా మున్సిపాల్టీలకు స్వేచ్ఛ నిస్తున్నట్లు తెలిపారు.క్యాపిటల్ ఎక్స్ పెడించర్ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రత్యేక ప్రణాళికలు గురించి ప్రస్తావించారు. ప్రవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి నిర్ణయం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రోత్సాహకంగా ప్రాజెక్టులో 20 శాతం మేర వయబులిటి గ్యాప్ ఫండింగ్ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం స్కీం డిజైన్ చేసినట్లు వెల్లడించారు. ప్రాజెక్టుల గ్యాప్ ఫండింగ్ స్కీం కోసం రూ.2 వేల కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. తెలుగు భాషకు తామిచ్చే ప్రాధాన్యతను తెలియజేప్పేందుకే ఈ నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారం కోసం బడ్జెట్టులో ప్రత్యేక కేటాయింపులు కూడా కేటాయించారు. నవోదయం 2.0 స్కీం కింద మద్యపాన, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం కోసం నిధుల కేటాయింపులు చేసినట్లు తెలిపారు. కాలుష్య రహిత ఆంధ్రగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేపడుతున్నట్టు బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. జీరో కాలుష్యం ఉండేలా ప్రణాళికలు రూపకల్పనపై బడ్జెట్టులో ప్రస్తావించారు.

## ఫిలింనగర్ లో చికెన్ ఫ్రై,
## కోడిగుడ్లు పంపిణీ చేస్తున్న వ్యాపారులు

హైదరాబాద్ బర్డ్ ఫ్లై దెబ్బతో చికెన్ తినేవారి సంఖ్య తగ్గిపోవడంతో చికెన్ వ్యాపారులు ఢీలాపడ్డారు. నిపుణులు చికెన్ను 70 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికించి తిన్నప్పుడు ఎటువంటి సమస్యలుండవని చెప్తున్నప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో వ్యాపారులు, ప్రముఖ చికెన్ పంపిణీ సంస్థల ప్రతినిధులు వినూత్న తరహా ప్రచారానికి దిగుతున్నారు. ఫిలింనగర్లోని జ్ఞాని జైల్ సింగనగర్ కరెంట్ ఆఫీస్ వద్ద 300 కేజీల చికెన్ ఫ్రై, 3 వేల కోడి గుడ్లను బస్తీవాసులకు, స్థానికులకు పంచి పెట్టారు. చికెన్ తినడం వల్ల ఎటువంటి ప్రమాదం లేదని చికెన్, కోడిగుడ్లు ఆరోగ్యానికి మంచి ప్రొటీన్ ఆహారమని ఈ సందర్భంగా వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చికెన్ వ్యాపారులు ఎలేం దర్గాగౌడ్, యాకస్వామి, నరేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి దోపిడీతో డిస్కంలపై రూ. 50 వేల కోట్ల అప్పు

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కోలుకుంటున్న డిస్కంలు
## పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల సమర్థ వినియోగంతో డిస్కంలపై భారం తగ్గుతోంది
## --విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం ద్వారా డిస్కంలపై అప్పుల భారాన్ని తగ్గిస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. డిస్కంలను బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఇంధన శాఖ మహారాష్ట్ర లోని ముంబై వేదికగా నిర్వహించి కీలక సమావేశంలో శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వర్చువల్ గా పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ ఎస్సో నాయక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లతో పాటు మరో నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రులు ఈ సమావేశానికి హాజరై.. ఆయా రాష్ట్రాల్లో డిస్కంల ఆర్థిక పరిస్థితులపై చర్చించారు. బకాయిల కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన డిస్కంలను ఏ విధంగా లాభాల బాట పట్టించి ముందుకెళ్లాలనే అంశాలపై మంత్రులు సమాలోచనలు జరిపారు. అదనపు నష్టాలు, ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిస్కంల నుంచి రావాల్సిన, ఇతర మొండి బకాయిల వసూళ్ల పై కూడా ముఖ్యంగా దృష్టి సారించాలని మంత్రులు తీర్మానించారు.

ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో డిస్కంలు ఆర్థికంగా బలపడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ లాంటి పథకాలను ఏపీ సమర్థవంతంగా వినియోగించుకొంటుందని స్పష్టం చేశారు. ఈ కారణంగా రాష్ట్రంలో డిస్కంలపై భారం తగ్గుతుందని మంత్రి గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో విద్యుత్ కొనుగోళ్లు గతంలో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. అంతేగాకుండా గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు. అలాగే బ్యాటరీ స్టోరేజ్ కెపాసిటీని గతంలో అడిగినట్లుగా వెయ్యి నుంచి రెండు వేల మెగావాట్లకు పెంచాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం ఇస్తున్న గ్రాంట్ ను పెంచాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం లక్ష పంపు సెట్లను మంజూరు చేసిన విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి... వీటి సంఖ్యను నాలుగన్నర లక్షలకు పెంచాలని కోరారు. కొత్తగా ఏర్పడి, జగన్ రెడ్డి చేతిలో దోపిడికి గురైన ఈ రాష్ట్రానికి కచ్చితంగా కేంద్ర మద్దతు అవసరమని చెప్పారు.

గడిచిన ఐదేళ్లలో దోపిడి తప్ప విద్యుత్ వ్యవస్థపై కానీ సంస్కరణలపై కానీ జగన్ అండ్ కో దృష్టి పెట్టలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రానికి తెలిపారు. టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ. 17 వేల కోట్లు అప్పు ఉంటే.. గడిచిన ఐదేళ్లలో డిస్కంల అప్పు మరో రూ. 50 వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ. 67వేల కోట్లకు చేరినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. దీంతో డిస్కంలు ఆర్థికంగా సర్వ నాశనం అయినట్లు కేంద్రానికి వివరించారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను సకాలంలో చెల్లించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంలు రూ. 11,352 కోట్లు చెల్లించి పునర్జీవం పోసినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఒక్క అవకాశాన్ని కూడా వినియోగించుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## తప్పుడు లెక్కలతో
## బీజీ జనాభాను తక్కువ చూపిస్తున్నారు

నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హజరయ్యారు.కవిత మాట్లాడుతూ బీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలి. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ నేను వాదిస్తున్నాను. ప్రభుత్వం దిగొచ్చి మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించాము. మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదు. కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడఖగా ఉంది. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలింది. ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలింది. ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని అన్నారు.కుల సర్వేపై ప్రభుత్వం విస్తృత ప్రచారం ఎందుకు కల్పించలేదు ? తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను తక్కువ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరం. చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోంది. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేది. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరం. దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలని అన్నారు.

# అయోమయం గందరగోళం

- కొందరి పేర్లు గల్లంతు మరికొందరివి తప్పుడు అడ్రస్ లు
- అడ్రస్ లు దొరకడం లేదంటూ చేతులెత్తేసిన బీ ఎల్ ఓలు
- అధికారుల పర్యవేక్షణ లోపం ఏంట్రీలో నిర్లక్ష్యం
- ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఆగచాట్లు



పెద్దపల్లి ప్రతినిధి: అయోమయం గందరగోళం మధ్యన ఉదయం 8 గంటలకు ఎమ్మెల్సీ పట్టభద్రులు, టీచర్ల ఎన్నికలు ప్రశాంతంగా ప్రారంభమైన అధికారుల నిర్లక్ష్యంతో కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారు, పాత పట్టభద్రుల ఎన్రోల్మెంట్ విషయంలో పలు లోపాలు స్పష్టంగా కనిపించాయి. ఇందులో కొందరి పేర్లు గల్లంతు కాగా మరికొందరివి తప్పుడు అడ్రస్ లతో నమోదు చేయడం గమనార్హం. దీంతో అడ్రస్ లు దొరకడం లేదంటూ బీ ఎల్ ఓలు చేతులెత్తేశారు. ఫోన్ ద్వారా అడ్రస్ లు వాకబు చేసుకోగా అమర్ నగర్ కు చెందిన ఓ పట్టభద్రుని అడ్రస్ సుభాష్ నగర్ లోని మరో అడ్రస్ పేరు మీద రావడం విశేషం. మరి కొందరి అసలు ఓటరుగా నమోదు చేయనే లేదు. బీఎల్ ఓ లు కూడా రేపు పోలింగ్ ఉందనగా మరుసటి రోజు పోలింగ్ చిట్టీలు పంపిణి చేయడం కొసమెరుపు.

పట్టభద్రులకు ఆయా అభ్యర్థుల నుండి దండిగా ఫోన్ లు, మెసేజ్ లు వచ్చినా పోలింగ్ చిట్టీలు రాకపోవడంతో సదరు ఓటర్లు కూడా పట్టనట్లుగా వ్యవహారించారు.

మూడు నెలల ముందు నుండే
జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాలు

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మూడు నెలల ముందు నుండే జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పలు శాఖల అధికారులు, సిబ్బందితో నిత్యం సమీక్షలు, సమావేశా లు నిర్వహించడం గమనార్హం. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు పలు మార్లు ఆదేశాలు జారీ చేశారు. కొత్త ఓటర్ల నమోదుపై కూడా ఆయా నమోదు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టినా, అధికారుల నిర్లక్ష్యం మూలం గా తూతు మంత్రంగానే చేశారు. పేర్ల నమోదు మొదలుకొని, అడ్రస్ ల వరకు అంతా తప్పుల తడకనే. ఇక బీఎల్ ఓ ల విషయమైతే మరీ అధ్వానంగా మారింది. కరెక్ట్ అడ్రస్ లు ఉన్న వారికి ఫోన్ లు చేసి వారి వద్దకే పిలిపించు కొని ఓటరు చిట్టీలు అందిం చారు. మీ ఇష్టం ఉంటే వచ్చి తీసుకెళ్లండి అనే తరహాలో ఓటర్లతో సంభాషించడం కూడా అధికారుల నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నది. జిల్లాలో దాదాపు 31 వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారు. ఎన్నికల భాధ్యతలు తీసుకున్న




అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయడం మరిచి పోయారు. అక్కడ అడ్రస్ ల నమోదు, ఇక్కడ బీఎల్ ఓల పనితీరుపై పలువురు పట్టభద్రులు ఆగ్రహం వ్యక్తం చేయడం పలు పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించింది. దీనిపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించా లని పలువురు పట్టభద్రులు కోరుతున్నారు.

ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువు రు చర్చించుకోవడం కనిపించింది.

కాంగ్రెస్ నుండి ఓటుకు రూ. 1500 అంటూ
జోరుగా ప్రచారం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయించే బాధ్యతను ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలకు అప్పగించా రు. ఇక వారి వద్ద ఉన్న డేటా మేరకు సదరు ఓటరుకు రూ. 1500 పంచినట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే పలువురు అడ్రస్ లు తప్పుగా నమోదు కావడం, మరో వార్డుకు వెళ్లడంతో సదరు ఇంచార్జ్ లకు దబ్బుల పంపిణి విషయంలో తలనొప్పి గా మారిందనే ప్రచారం జోరుగా సాగింది. పలువురు పట్టభద్రులకు ఫోన్ ద్వారా పిలిచి డబ్బులు ఇచ్చారని, మరికొందరు తమ పేర్లు లిస్టులో లేదంటూ, ఆయా ఇంచార్జిలను కలవండంటూ చేతులు దులుపుకోవడం గమనార్హం. ఇక గ్రామాల్లో పట్టభద్రులకు రూ. వెయ్యి చొప్పున పంపిణి చేయగా, మరి కొంతమందికి రూ. 2 నుంచి రూ. 4 వేల వరకు పంపిణి చేసినట్లు జోరుగా ప్రచారాలు సాగాయి.

డబ్బులు పంచుతున్నా రంటూ బీజేపీ నాయకుల ఆందోళన

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారంటూ బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు.

ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. స్థానిక పోలీసులు వారికి మద్దతుగా ఉన్నారంటూ ఏసీపీకి ఫోన్ లో ఫిర్యాదు చేశారు. పోలింగ్ చిట్టీలు పంచుతున్న నాయకుల జేబులు పరిశీలించండి అంటూ పోలీసులు మీద సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

ఉదయం 8 గంటలకు ప్రాంభమైన ఎమ్మెల్సీ ఎన్నికలు అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి. రామ గుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో డిసిపీ చేతన ఆధ్వర్యంలో ఏసీపీ గజ్జి కృష్ణ పర్యవేక్షణలో భారీ బందోబస్త్ మధ్యన టీచర్లు, పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లు ఓట్లు వేశారు. కాగా ఉదయం 10 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల లో పురుషులు 1467 మంది, మహిళలు 621 మొత్తం 2088 మంది ఓటర్లు అనగా 6.73 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 100 మంది, మహిళలు 52 మొత్తం 152 మంది ఓటర్లు అనగా 13.68 శాతం పోలింగ్ జరిగింది. కాగా పోలింగ్ ముగిసే సమయానికి పట్టభద్రులు 68 శాతం వరకు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మొత్తంగా ఎన్నికలు సజావుగా జరగడం పట్ల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# చందనపూర్ లో ఉచిత వైద్య శిబిరం




కమాన్ పూర్ రామగిరి మండలం చదరాపూర్ లో సింగరేణి సంస్థ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా చందనపూర్ గ్రామములోని అంగన్వాడీ కేంద్రము (పోస్ట్ ఆఫీస్) వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశానుసారం ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు.

సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాధ్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. చందనపూర్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్ మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, చందనపూర్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు చేశారు.. ఇప్పుడు తీరుస్తున్నాము

విజయవాడ, ఫిబ్రవరి 28, అప్పులు చేయడమే తప్పు.. అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నాం. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారని పయ్యావుల ఆరోపించారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదు." అని అన్నారు. ఇజ్రాయెల్ టెక్నాలజీని రాష్ట్రానికి తెచ్చినప్పటి పరిస్థితులను బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల గుర్తు చేసుకున్నారు. డ్రిప్ ఇరిగేషనుపై అధ్యయనానికి ఇజ్రాయెల్ వెళ్లిన బృందంలో తానూ సభ్యుడిగా ఉన్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబుకు గుర్తు చేశారు. "దేశంలో తొలిసారిగా ఉమ్మడి ఏపీలోనే డ్రిప్ ఇరిగేషన్ పైలెట్ ప్రాజక్టును అమలు చేశాం. జాతీయ స్థాయిలో డ్రిప్ ఇరిగేషనుపై వేసిన టాస్క్ ఫోర్సుకు చంద్రబాబే ఛైర్మనుగా ఉన్నారు. చంద్రబాబు ఇవాళ ఏం ఆలోచిస్తారో.. రేపు దేశం అదే ఆలోచిస్తుందనడానికి డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టే నిదర్శనం. ఇవాళ డ్రిప్ ఇరిగేషన్ లేని రాష్ట్రం లేదు, డ్రిప్ ఇరిగేషన్ లేని పొలం లేదు. ఇలాంటి కీలకమైన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది." అని వెల్లడించారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి కూడా ప్రస్తావించారు. మంత్రి మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేస్తున్నాం. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాటను ఎంచుకున్నారు. తమను తాము కాపాడుకుంటూ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతులు చేసిన పోరాటాన్ని మరువలేం. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని నిరూపితమైంది. రాజధాని నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్టు నుంచి రూపాయి కూడా కేటాయించడం లేదు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు సమకూరాయి." అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.

# తల్లికి వందనానికి నిధులు...

విజయవాడ, ఫిబ్రవరి 28 ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన పాత్ర పోషించిన వాటిలో సూపర్ సిక్స్ హామీలు ఒకటి. అందుకే దీనిపై ఈ బడ్జెట్‌లో ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ సూపర్ సిక్స్ హామీల్లో ముఖ్యమైంది తల్లికి వందన పథకం. గత ప్రభుత్వం అమలు చేసిన అమ్మ ఒడి పథకానికి మార్పులు చేర్పులు చేసి దీన్ని అమలు చేయనున్నారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు ఈ పథకాన్ని అందించనున్నారు. మే నెలలో తొలి విడత నిధులు మంజూరు చేయనున్నారు.

తల్లికి వందనం పథకానికి ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం 9వేల నాలుగు వందల ఏడు కోట్ల రూపాయలను కేటాయించింది. 2024-25 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులకు ఈ నిధలను మేలో అందజేయనున్నారు. గతంలో ఇదే పథకం అమ్మ ఒడి పథకం పేరుతో అమలు అయ్యేది. అప్పుడు 12 వేల రూపాయలు ఇచ్చే వాళ్లు ఇప్పుడు దాన్ని 15000 వేలకు పెంచారు. గతంలో కుటుంబంలో ఎంతమంది చదువుకున్నా ఒక్కరికే పథకం అమలు చేసే? వాళ్లు ఇప్పుడు కుటుంబంలో ఎంతమంది చదువుకుంటూ ఉంటే అందరికీ ఈ పథకం వర్తింపచేయనున్నారు.

విద్యకు కేటాయింపులు పయ్యావుల మాటల్లోనే"గత ప్రభుత్వపు దుర్మార్గపు పాలనా కాలంలో రాష్ట్ర విద్యావ్యవస్థపై దృష్టి సారించకపోవడం, నిర్లక్ష్యం, తప్పుడు విధానాలు వలన, మన రాష్ట్రంలోని 2.43 లక్షల మంది విద్యార్థులు బడి మానివేయటంతో వారి భవిష్యత్ ప్రమాదంలో పడింది..

ఇలాంటి పరిస్థితులలో విద్యా వ్యవస్థను చక్కదిద్దే అత్యంత కఠినమైన బాధ్యతను మంత్రి నారా లోకేష్ తనపై వేసుకున్నారు.. 'నేటి బాలలే.. రేపటి పౌరులనే భావనతో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. రిజల్ట్ ఓరియెంటెడ్ ఎడ్యుకేషన్ పై దృష్టి సారించి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీ విషయాలను ప్రధాన పాఠ్యాంశాలుగా తీసుకురావడానికి ఆయన చేసిన ప్రయత్నాలతో మన పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీవడి రాణించడానికి సిద్ధమవుతున్నారు.

"మీరు సంవత్సరానికి ప్రణాళిక వేస్తే, వరి నాటండి.. దశాబ్దానికి ప్రణాళిక వేస్తే, చెట్లు నాటండి.. జీవిత కాలానికి ప్రణాళిక వేస్తే, ప్రజలకు విద్యనేర్పండి అన్న చైనా సామెతను ప్రాతిపదికగా పిల్లలకు విద్య అందించడం తల్లిదండ్రులకు భారం కాకూడదని మా ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోంది. ఏ కారణం చేతనూ ఏ బిడ్డ విద్యకు దూరం కాకూడదని విశ్వసిస్తున్నాము. ప్రతి తల్లి తన పిల్లలను పాఠశాలకు వంపేలా ప్రోత్సహించే లక్ష్యంతో, మరో సూపర్ సిక్స్ హామీని అమలు వరిచే దిశగా 'తల్లికి వందనం' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం క్రింద 15,000 రూపాయల ఆర్థిక సహాయంను అందించనున్నాము. చదువుకునే ప్రతి విద్యార్థి తల్లికి ఈ వథకాన్ని అందించడానికి కేటాయింపులు జరువుతున్నాం. ఈ పథకం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు వర్తిస్తుంది.

సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం ద్వారా 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా వుస్తకాలు, యూనిఫాంలు.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం.

ఉపాధ్యాయులకు స్నేహపూర్వక వాతావరణంతో కూడిన విద్యా వ్యవస్థ కోసం మా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తును అందించాలని నిర్ణయించింది. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమేగాక ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఒత్తిడి లేని వాతావరణాన్ని కల్పిస్తుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్యాశాఖకు 31,805 కోట్ల రూపాయల కేటాయింవును ప్రతిపాదిస్తున్నాను.

ఉన్నత విద్య

భవిష్యత్ నవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడం, అందరికీ సమాన అవకాశాలను కల్పించడం కోసం బలమైన, సమ్మిళిత ఉన్నత విద్యావ్యవస్థ నిర్మించడానికి ప్రభుత్వం అంకితభావంతో ఉంది. ఈ కార్యక్రమం కింద మల్టీ డిసిప్లినరీ విద్య, వరిశోధన విశ్వ విద్యాలయాల స్థావన, పాలిటెక్నిక్ విద్యలో క్రెడిట్ ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టడం, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీలతో విద్యాలయాలను ఆధునీకరించడం వంటి కీలక నిర్ణయాల ద్వారా మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ 100 విశ్వవిద్యాలయాలలో మన రాష్ట్ర విశ్వ విద్యాలయాలను నిలవడమే మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. అందుకే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉన్నత విద్యాశాఖకు 2,506 కోట్ల రూపాయల కేటాయింవును ప్రతిపాదిస్తున్నాను అని పయ్యావుల తెలిపారు.

## అంబులెన్స్, బైకు ఢీఒకరు మృతి

శ్రీకాకుళం రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు అంబులెన్స్ కి ఫోన్ చేస్తాము కానీ ఆ అంబులెన్స్ ఆ రోడ్డు ప్రమాదానికి కారణమైతే ఇలాంటి సంఘటన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలో చోటుచేసుకుంది శ్రీకాకుళం పట్టణానికి చెందిన కుందు సూర్యారావు తన భార్య సావిత్రి తో కలిసి విజయనగరం జిల్లా రామతీర్థం లోగల దేవాలయాన్ని సందర్శించడానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో 16 జాతీయ రహదారిపై తెలంగాణకి చెందిన అంబులెన్స్ సూర్యరావు నడుపుతున్న 2 వీలర్ కు ఢీకొట్టడంతో సంఘటనా స్థలంలోనే సూర్యారావు మృతి చెందాడు. మృతుడు భార్య సావిత్రి కి తీవ్ర గాయాలు కావడంతో స్థానికంగా ఉన్న హాస్పిటల్ కి తరలించారు. సంఘటనపై ఎచ్చెర్ల పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్

ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ కు నిర్ణయం
ఎపి మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

అమరావతిరాష్ట్రంలో రానున్న అయిదేళ్లో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తేవాలన్న మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై వత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది.

సూపర్ ? 6 అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.

ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఎపి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని అయిదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్ -100 యూనివర్సిటీలో ఎపి విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది.

మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణశాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఎపి ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటుచేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బిసి విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

# సూపర్ సిక్స్ కు బడ్జెట్ లో పెద్ద పీట

## వ్యవ'సాయం' ప్రాధాన్యమన్న పయ్యావుల
## 3లక్షల 22 వేల కోట్లతో భారీ బడ్జెట్

విజయవాడ, ఫిబ్రవరి 28, ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. ఉదయం 10 గంటలకు అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్, మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.సూపర్ 6 పథకాలు, రాజధాని అమరావతి నిర్మాణానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు. 2025-26కు సంబంధించి రూ.3,22,359 కోట్ల భారీ బడ్జెట్ ను రూపొందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులును ప్రస్తావిస్తూ వైసీపీపై విమర్శలు కూడా చేశారు.బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ముందు ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినేట్ భేటీ నిర్వహించారు. కాగా, బడ్జెట్ సమావేశంలో రాజధాని అమరావతికి కేటాయించిన నిధులపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అమరావతికి ఆర్థిక మంత్రి రూ.6 వేల కోట్లు కేటాయించారు. తమను తాము కాపాడుకుంటూ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతులు చేసిన పోరాటాన్ని మరువలేనిదని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని, రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

అనంబద్ధ సామాజిక కట్టుబాట్లను ధిక్కరించి భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన శ్రీమతి సావిత్రిబాయి పూలే మాటలను గుర్తు చేశారు పయ్యావు కేశవ్. 'ఒక మహిళకు సాధికారత కల్పిస్తే-మొత్తం సమాజాన్నే ఉద్ధరించినట్లు అవుతుంది' అన్న సిద్ధాంతాన్ని దృఢంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసించారు. "స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించిన మొదటి వ్యక్తి. వంటగదికే పరిమితమైన మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా సామాజిక ఉద్యమంలో భాగమయ్యారు. మన రాష్ట్రం స్వయం సహాయక సంఘాల ఉద్యమానికి పర్యాయపదంగా, దేశానికే ఆదర్శంగా నిలిచింది. మన రాష్ట్రంలో 10 లక్షలకు పైగా స్వయం సహాయక సంఘాలు వని చేస్తూ రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. స్వయం సహాయక సంఘాల ద్వారా సాధించిన ఈ సాధికారత ఎంతగా ఉందంటే, రాష్ట్ర సంక్షేమ విధానాలను మరియు రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా ద్వాక్రా వ్యవస్థ రూపొందింది. స్త్రీ నిధికి కేటాయించిన నిధులలో 750 కోట్ల రూపాయలను గత ప్రభుత్వం ప్రక్కదారి పట్టించి, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక సాధికారతకు ఎంతో విఘాతం కలిగించింది. మహిళల ఆర్థిక అభ్యున్నతిలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషించేలా, మా ప్రభుత్వం ప్రస్తుతం దిద్దుబాటుచర్యలు చేపడుతోంది. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్.), మిషన్-శక్తి వంటి పథకాల ద్వారా మహిళలు, పిల్లలు మరియు కౌమారదశలో ఉన్నవారికి తగిన పోషకాహారం అందించేందుకు మా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. మేనిఫెస్టోలోని హామీ మేరకు అంగన్వాడీ కార్యకర్తలకు గ్రాట్యుటీ మంజూరు చేసిన ఘనత మా ప్రభుత్వానిదే. వృద్ధుల సంరక్షణ కోసం కొత్తగా 12 వృద్ధాశ్రమాలు మంజూరు చేయడం జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖకు 4,332 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను." అని చెప్పారు పయ్యావుల

**వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయింపులు**

"జీవితంలో ఒక్కసారైనా డాక్టర్, లాయర్, పోలీస్, బోధకుడు అవసరమని చెబుతూ ఉంటారు. కానీ రైతు ప్రతిరోజూ అవసరం.. మూడు పూటలా అవసరం. కాబట్టి అలాంటి అన్నదాతలకు ప్రగాఢ కృతజ్ఞతా భావంతో మేం మరో నూవర్ సిక్స్ హామీని నెరవేర్చడానికి సిద్ధమవుతున్నామని తెలియచేయడానికి ఎంతో సంతోషంగా ఉంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా.. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు అందించేలా కేటాయింపులు చేశామని చెప్పడానికి గర్విస్తున్నాం. మా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 21.87 లక్షల వ్యవసాయ వంపుసెట్లకు 9 గంటల ఉచిత వగటిపూట విద్యుత్ను సరఫరా చేస్తోంది. చేవల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే ఆర్థిక సహాయాన్ని 10,000 రూపాయల నుంచి 20,000 రూపాయలకు రెట్టింపు చేస్తామనే మ్యానిఫెస్టోలోని మరో హామీని నెరవేర్చడానికి తగిన కేటాయింపులు చేశామని సంతోషంగా ప్రకటిస్తున్నాను. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, అనుబంధ రంగాలకు 13,487 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. "- పయ్యావుల కేశవ్

**డ్రిప్‌ను సర్వనాశనం చేశారు: కేశవ్**

"ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ గారి మాటలు నాకు గుర్తుకొస్తున్నాయి.
వ్యవసాయం గాడి తప్పితే మరేదీ సక్రమంగా సాగడానికి అవకాశం ఉండదు."

మన రాష్ట్ర వ్యవసాయ రంగం 62 శాతం జనాభాకు ఆనరాగా ఉంటూ, మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందన్నది వాస్తవం. వ్యవసాయ రంగం ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నప్పటికీ, ఈ రంగానికి సంబంధించిన అనేక కీలక పథకాలను అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. వివిధ వ్యవసాయ పథకాల క్రింద చెల్లించవలసిన 5,510 కోట్ల రూపాయల బకాయిలను గత ప్రభుత్వం చెల్లించలేదు. వీటిలో 693 కోట్ల రూపాయల బకాయిలను మా ప్రభుత్వం చెల్లించింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన క్రింద చేపట్టే డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని గత ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా అమలు చేయలేదు.

అసలు డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఉన్న ప్రాధాన్యత గత పాలకులకేం తెలుసు! డ్రిప్ ఇరిగేషన్ అనేది ఈ దేశంలోనే లేని రోజులలో దాని ప్రాధాన్యతను గుర్తించిన నాయకుడినీ చూశాం.. దేశం అంతటా డ్రిప్ ఇరిగేషన్ ఉన్న ఈ రోజులలో దాన్ని నిర్లక్ష్యం చేసిన గత పాలకుడినీ చూశాం. ఈ సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్ ఈ దేశంలోకి తొలి అడుగు ఎలా పెట్టిందనేది ఈ తరానికి తెలియచెప్పాల్సి ఉంది! డ్రిప్ ఇరిగేషన్ గురించి ఎవ్వరూ ఆలోచన చేయని 90వ దశకంలో ఇజ్రాయిల్ టెక్నాలజీని రాష్ట్రానికి తేవాలన్నారు చంద్రబాబు గారు. అధ్యయనానికి ఇజ్రాయిల్కు వెళ్లిన కమిటీలో నేను సభ్యుడిగా ఉన్నాను. ! ముగ్గురు ఐ.ఏ.ఎస్. అధికారులను, నన్ను సభ్యుడిగా ఆ కమిటీలో నియమించారు. నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుగారి సూచనల మేరకు దాన్ని అధ్యయనం చేసి అందించిన నివేదిక ఆధారంగా దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించారు. దీనిపై నాటి కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసింది. ఆ తర్వాత డ్రిప్ ఇరిగేషన్పై జాతీయ స్థాయిలో వేసిన టాస్క్ ఫోర్సుకు ఆయనే నేతృత్వం వహించారు. ఇవాళ డ్రిప్ లేని రాష్ట్రంలేదు. పొలం లేదు. వాట్ చంద్రబాబు నాయుడు థింక్స్ టుడే... నేషన్ థింక్స్ టుమారో... చంద్రబాబు నాయుడు ఇవాళ ఏం ఆలోచిస్తారో... దేశం రేవు అదే ఆలోచిస్తుందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి..! డ్రిప్ ఇరిగేషన్ను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కేంద్ర ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పథకం కోసం విడుదల చేసిన 616 కోట్లు గత ప్రభుత్వం దారి మళ్లించింది. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రిప్ ఇరిగేషన్ కోసం 176 కోట్ల రూపాయలను విడుదల చేసి, అదనంగా 85 వేల హెక్టార్లను డ్రిప్ ఇరిగేషన్ క్రింద తీసుకురావడానికి మా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. "- పయ్యావుల కేశవ్

**స్వర్ణాంధ్ర-2047 దిశగా పరుగులు**

మా ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 దిశగా పనులను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా, పాత విధానాలలోని లోపాలను సరిచేస్తూ నూతన ఇసుక విధానం, ఎక్సైజ్ విధానం, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0 లాంటి ఎన్నో విధానాలు తీసుకొచ్చింది.- పయ్యావుల కేశవ్

ఎస్సీల సంక్షేమానికి కేటాయింపులు- కోట్లు
ఎస్టీల సంక్షేమానికి కేటాయింపులు-8,159కోట్లు
బీసీల సంక్షేమానికి కేటాయింపులు-47,456కోట్లు
మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు- 5,434 కోట్లు
మహిళ శిశు, వృద్ధుల, దివ్యాంగుల, సంక్షేమం - 4,332 కోట్లు

**శాఖాల వారీగా కేటాయింపులు**

వ్యవసాయ బడ్జెట్ రూ.48 వేల కోట్లు
పాఠశాల విద్యాశాఖ-రూ.31,806 కోట్లు
బీసీ సంక్షేమం-రూ.23,260 కోట్లు
వైద్యారోగ్య శాఖ-రూ.19,265 కోట్లు
పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ-రూ.18,848 కోట్లు
జలవనరుల శాఖ-రూ.18,020 కోట్లు
పురపాలక శాఖ-రూ.13,862 కోట్లు
ఇంధన శాఖ-13,600 కోట్లు
రవాణాశాఖ-రూ.8,785 కోట్లు
వ్యవసాయశాఖ-రూ.11,632 కోట్లు
సాంఘిక సంక్షేమం కోసం రూ.10,909 కోట్లు
ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమంకోసం 10,619 కోట్లు
అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
రోడ్ల నిర్మాణం, మరమ్మతులు రూ.4,220 కోట్లు
పోర్టులు, ఎయిర్‌పోర్టులు రూ.605 కోట్లు
ఆర్టీజీఎస్‌కు రూ.101 కోట్లు
ఐటీ, ఎలక్ట్రానిక్స్‌కు రాయితీలు రూ.300 కోట్లు
ఔఖీ భరోసా పెన్షన్ రూ.27,518 కోట్లు
ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు
మనబడి పథకానికి రూ.3,486 కోట్లు
తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు
దీపం 2.ా పథకానికి రూ.2,601 కోట్లు
బాల సంజీవని పథకానికి రూ.1,163 కోట్లు
చేనేత, నాయీబ్రాహ్మణుల ఉచిత విద్యుత్‌కు రూ.450 కోట్లు
ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్‌లకు రూ.3,377 కోట్లు
స్వచ్ఛ ఆంధ్రకు రూ.820 కోట్లు
ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్లు
అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు
ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు
సాగునీటి ప్రాజెక్టులకు రూ.11,314 కోట్లు
పోలవరం నిర్మాణానికి రూ.6,705 కోట్లు
జల్‌జీవన్ మిషన్‌కు రూ.2,800 కోట్లు
రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.500 కోట్లు

## అసైన్డ్ భూములపై హక్కులు కల్పించండి
## -అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పించాలని అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్నిక డిమాండ్ చేసింది సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శివయ్య, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ రాములు మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం పేదలకు న్యాయం చేయడంలో వికలమవుతుందని మండిపడ్డారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గరిష్ట భూ పరిమితి చట్టాన్ని తీసుకువచ్చి పేదలకు భూములు పంచిందని చెప్పారు. ఈ క్రమంలోనే భూములు ఇచ్చేందుకు భూస్వాములు నిరాకరించడంతో ఎమర్జెన్సీ పెట్టాల్సి వచ్చిందని చెప్పారు. అంతటి ఘన చరిత్ర ఉన్న ఇందిరా గాంధీ పేరు పై గెలిచిన ప్రభుత్వం అసైన్డ్ భూముల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను పరిరక్షించేందుకు మాజీ న్యాయమూర్తి చే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూములపై హక్కులు సాధించడంతోపాటు పరిరక్షించుకునేందుకు ధర్మ యుద్ధానికి సిద్ధపడదామని గాలి వినోద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకుంటే 24 గంటల పాటు నిరాహార దీక్ష కు దిగుతానని అప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే జిహెచ్ఎంసి వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించి తమ ఆకాంక్షలను ప్రభుత్వానికి వెల్లడిస్తామని అన్నారు.

## దేశంలో రోల్ మోడల్ గా తెలంగాణ జైళ్లలో చేపట్టిన సంస్కరణలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణ జైళ్లలో చేపట్టిన సంస్కరణలు దేశంలోనే రోల్ మోడల్ గా నిలుస్తున్నాయని తెలంగాణ పోలీస్ రిక్రూట్ మెంట్ చైర్మన్.పోలీస్ అకాడమీ డైరెక్టర్ వి. వి. శ్రీనివాస్ రావు. అన్నారు. చంచల్ గూడ సికా హాల్ లో కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఎఐఎమ్) జైళ్ల శాఖ ఆధునీకీకరణ పథకంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జైళ్లకు హై టెక్నాలజీ ఎలక్ట్రానిక్ పరికరాలను . జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రాతో కలిసి పోలీస్ అకాడమీ డైరెక్టర్ . శ్రీనివాస్ రావు పంపిణీ చేశారు. ఐసీజేఎస్ ద్వారా క్రిమినల్ జస్టిస్ యొక్క ప్రధాన స్తంభాలైన పోలీస్ , కోర్టులు , జైళ్లు , ఫోరెన్సిక్ ల్యాబ్ మరియు ప్రాసిక్యూషన్ లను ఏకీకృతం చేయడం ద్వారా న్యాయ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ రాజేష్. డీఐజి లు డాక్టర్ శ్రీనివాస్.సంపత్.జైలు అధికారులు నవాబ్, శివకుమార్ గౌడ్, రామచందర్, లక్ష్మి శ్రీనాథ్, సికా ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో కలెక్టర్ పర్యటన

**యాదాద్రిప్రజాబలం ప్రతినిధి** శుక్రవారం ఉదయం చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆకస్మికంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) 16ఽ20 వార్డులను తనిఖీ చేసారు. తనిఖీలో భాగముగా ఇంటింటికి తిరుగుతూ అమ్మ నేను కలెక్టర్ ని ఆప్యాయంగా మాట్లాడుతూ మీకు సరిపోను రోజు నీళ్లు సరిపోస్తున్నాయా అడుగుతూ వాటర్ మెన్ శంకర్ పిలిచి రోజుకి ఎన్ని నీళ్లు ఇస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్లు ఎన్ని ఇస్తున్నారు అడిగారు. ప్రతిరోజుకి మనిషికి 130 లీటర్ల చొప్పున నీళ్లు ఇవ్వాలని వాటర్ మెన్ కి చెప్పారు. ఈ ఈ మిషన్ భగీరథ గారిని వాటర్ ట్యాంకుల నిర్మాణం ఎందుకు ఆలస్యం అవుతుందని అడగడం జరిగింది అట్టి పనులను త్వరగా పూర్తి చేయమని ఆదేశాలు జారీ చేసారు. క
ముద్దం కవిత ఇంటికి వెళ్ళినప్పుడు నేను కలెక్టర్ ని వచ్చాను మీకేమైనా సమస్యలు ఉన్నాయా రేషన్ బియ్యం వస్తున్నాయా, కరెంట్ బిల్ మాఫీ అయినదా, గ్యాస్ సబ్సిడీ వస్తున్నదా అని అడిగారు. ఈ క్రమంలో మేము పేదవారమని కూరగాయల వ్యాపారం రోడ్డు మీద చేసుకుంటానని చెప్పారు. మున్సిపాలిటీ వాళ్లు రోడ్డుమీద కూరగాయలు అమ్ముకునేటప్పుడు అభ్యంతరం చెప్తున్నారని నాకు మున్సిపాలిటీలో షాపు పెట్టుకోవడానికి అనుమతించగలరని కవిత కలెక్టర్ నిని విన్నవించుకుంది. కవితకు ఏదైనా షాపు కూరగాయలు అమ్ము కొనడానికి అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు.

### ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు
### పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

**సికింద్రాబాద్..ప్రజాబలం ప్రతినిధి** తార్నాక డివిజన్ లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శ్రద్ధను అభినందించిన ఆమె, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే, నూతన టెక్నాలజీలు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వంటి పురోగతులను అభివృద్ధి చేసి, మన భారతదేశాన్ని మరియు ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని ఆమె ప్రస్తావించారు.

## కేదార్ మరణంపై అనుమానాలు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 28**ఆయనో ప్రొడ్యూసర్. దురదృష్టవశాత్తూ దేశం కాని దేశంలో చనిపోయాడు. ఆయన మరణం టాలీవుడ్‌ను కలచివేసింది. తెలంగాణలోని ప్రముఖులనూ కదిలించింది. కానీ ఇదంతా ఆయన మరణంతో వచ్చిన
సానుభూతా?లేక బినామీగా ఉన్నాడన్న అనుమానంతో వచ్చిన సునామినా.? దుబాయ్‌లో తీగలాగితే.. తెలంగాణలో ఎందుకు డొంక కదులుతోంది. ఇంతకూ ఆ ప్రొడ్యూసర్ దుబాయ్‌లో చనిపోవడం వెనుక ఏమైనా మిస్టరీ దాగుందా..? ఆయనకు రాజకీయ నేతలకు ఉన్న లింకేంటి..? టాలీవుడ్ ప్రముఖుల్లో ఎందుకింత ఆందోళన..? తెలంగాణ సీఎం వ్యాఖ్యల వెనుకున్న మర్మమేంటి..? అన్న చర్చ మొదలైంది.కేదార్ సెలగంశెట్టి..టాలీవుడ్ నిర్మాత. ఆయన అకస్మిక మరణం..అటు టాలీవుడ్‌లో గుబులు పుట్టించగా.. రాజకీయాల్లో సెగలు రేపుతోంది. కేదార్ ఎలా చనిపోయాడో ఇప్పటివరకు దుబాయ్ పోలీసులు ప్రకటించలేదు. కానీ మన తెలంగాణలో ఆయన మరణంపై పొలిటికల్ పోస్టుమార్టం చాలా లోతుగా జరుగుతోంది?.అసలీ కేదార్ హిస్టరీ తవ్వితే.. తవ్వే కొద్దీ అనేక సంచలనాలు బయటపడుతున్నాయి. ముందుగా ఆయన దుబాయ్ కేంద్రంగా నిర్మాణ, స్థిరాస్తి రంగాల్లో వ్యాపారాలు నిర్వహించేవాడు. కేదార్ పైన నమ్మకంతో టాలీవుడ్ కు చెందిన పలువురు హీరోలు.. నిర్మాతలు.. దర్శకులు వందల కోట్లు పెట్టుబడులు పెట్టారు. వారికి కేదార్ బినామీగా వ్యవహరించాడని టాక్. తెలుగులో రెండు మూడు సినిమాలు కూడా ప్రొడ్యూస్ చేశాడు కేదార్. హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ తో గంగం గణేశా మూవీ తీశాడు. అదే ఉత్సాహంతో మరో రెండు భారీ ప్రాజెక్టులకు అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.కేదార్ గతంలో న్యూజెర్సీలో నైన్ డైమ్ టెక్నాలజీస్ అనే కంపెనీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. తర్వాత న్యూజెర్సీ నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి, టాలీవుడ్ పెద్దలతో పరిచయం పెంచుకున్నాడు. హైదరాబాద్‌లో ఉన్న పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతలతోనూ కేదార్‌కు మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. కేదార్ నిర్వహించే అనేక వ్యాపారాల్లో రాజకీయ నేతలకూ భాగస్వామ్యం ఉందని తెలుస్తోంది. అనతికాలంలోనే అటు సినిమా, ఇటు పబ్, రెస్టారెంట్ బిజినెస్‌ల్లో బిజీగా మారిపోయాడు కేదార్. ఒకవైపు సినిమాల నిర్మాణం, మరోవైపు పబ్బు బిజినెస్, ఇంకోవైపు రెస్టారెంట్ వ్యాపారం అంతా బాగానే నడిచింది. కానీ కేదార్ లైఫ్ 2024లో మరో టర్న్ తీసుకుంది. గతేడాది ఫిబ్రవరిలో ర్యాడిసన్ హోటల్‌పై జరిగిన దాడులతో కేదార్ పేరు ప్రముఖంగా వినిపించింది. డ్రగ్స్ పార్టీలో కేసు నమోదైన 11మంది నిందితుల్లో కేదార్ కూడా ఒకరు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా కేదార్‌కు పాజిటవ్‌గా రావడంతో.. ఏ5 నిందితుడిగా పోలీసులు చేర్చారు.డ్రగ్ కేసుకు సంబంధించి పలుమార్లు పోలీసుల విచారణకు కూడా హాజరయ్యాడు కేదార్. ఈ కేసు విచారణ సమయంలోనే కేదార్‌కు ఉన్న రాజకీయ పరిచయాలు బయటపడ్డాయి. దీంతో హైదరాబాద్ వదిలి దుబాయ్‌లోనే సెటిల్ అవ్వాలని కేదార్ నిర్ణయించుకున్నాడు.

అప్పటి నుంచి దుబాయ్ కేంద్రంగా రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ వ్యాపారాలు చేస్తూ పలు లేక్‌వ్యూ ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రచారం ఉంది. దుబాయ్‌లోని ఓ పెద్ద ల్యాండ్ డెవలపింగ్ కంపెనీలో కేదార్ కీలక వాటాదారుగా ఉన్నారని కూడా చెబుతున్నారు. రియల్ ఎస్టేట్, కన్‌స్ట్ర క్షన్ కంపెనీలకు ఆ సంస్థ భూముల క్రయ విక్రయాలు నిర్వహిస్తోంది. దీంతో..టాలీవుడ్ ప్రముఖుల తరపున కేదార్ ఆ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారని సినీ, పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. కేదార్ తొమ్మిది కంపెనీల్లో డైరెక్టర్ ? ఛైర్మన్ వంటి హోదాల్లో ఉన్నట్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి అందుతున్న సమాచారం.కేదార్ బాధ్యతలు తీసుకున్న మెజార్టీ కంపెనీలు కన్‌స్ట్రక్షన్,ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు సంబంధించినవే. పలువురు అగ్రహీరోలతో పాటు పొలిటికల్ లీడర్స్ సైతం భారీగా పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాదు సినీ ? రాజకీయ ప్రముఖులు కేదార్ ఆహ్వానం మేరకు దుబాయ్ వెళ్లేవారు. వారికి సంబంధించిన పెట్టుబడులు.. లెక్కలు మొత్తం కేదార్‌కు మాత్రమే తెలుసు. ఇప్పుడు కేదార్ మరణంతో పెట్టుబడి పెట్టిన సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతల్లోనూ గుబులు మొదలైంది.

దుబాయ్‌లో తన కూతురితో కలిసి ఓ ఈవెంట్‌కు హాజరైన కేదార్.. ఈవెంట్ ముగిసిన తర్వాత తన గదిలోకి వెళ్లి నిద్రపోయారు.అలా నిద్రలోనే చనిపోయారు.దుబాయ్ పోలీసులు కేదార్ మృతిని అనుమానాస్పద మృతిగా కేసు ఫైల్ చేశారు. ఇప్పటివరకు ఆయనెలా చనిపోయాడన్నది దుబాయ్ పోలీసులు ప్రకటించలేదు. ఈలోపు తెలంగాణలో కేదార్ డెడ్‌పై రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. ఢిల్లీలో కేదార్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడం, మృతుడికి మాజీ మంత్రికి సంబంధం ఉందని ఆరోపించడంతో కేదార్ డెడ్ మిస్టరీపై రాజకీయంగా అతిపెద్ద సంచలనమైంది. అయితే సీఎం రేవంత్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.హత్యలు, మరణాలు అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారని.. దీనిపై ఎలాంటి విచారణకైనా సిద్ధమన్నారు కేటీఆర్.మరోవైపు మిస్టరీ మరణాలంటూ రేవంత్‌రెడ్డి తమపై కుట్ర చేస్తున్నారని?వివిధ కారణాలతో జరిగిన మరణాలను తమకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ లీడర్, ఎమ్మెల్సీ కవిత. మొత్తానికి కేదార్ మరణం రాజకీయ ప్రకంపనలకు వేదికైంది. అటు టాలీవుడ్‌లోనూ కలకలం సృష్టించింది. మరి కేదార్ మరణం సహజమా..? లేక ఏదైనా మిస్టరీ దాగుందా..? రాజకీయంగా వస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత..? అన్నది తేలాల్సి ఉంది.

## రాజంపేట జైలుకు పోసాని

అన్నమయ్య కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరిం చారంటూ నమోదైన కేసులో వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.పోసాని తరపున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని పొన్నవోలు కోర్టును కోరారు. అందుకు నిరాకరించిన మెజిస్ట్రేట్ 14 రోజుల వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మార్చి 12 వరకు పోసాని రిమాండ్‌లో ఉండనున్నారు. ఆయన్ను రాజంపేట సబ్ జైలుకు తరలించారు.

# ఆర్.పి.ఐ ( ఆథవాలే ) మైనారిటీ జిల్లా అధ్యక్షుడిగా రహమత్ ఖాన్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 28** :రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే) ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడిగా మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ రహమత్ ఖాన్ ను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా రహమత్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తామని తనపై నమ్మకంతో మైనారిటీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా పదవి ఇచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ కు జిల్లా కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగె వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్ నాయకులు ఎండి రహీం బాబా పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**ప్రజా బలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, ఫిబ్రవరి 28**టైలర్స్ డే సందర్భంగా మందమర్రి మార్కెట్ లో మేరు కులస్తులు, టైలర్స్ కలిసి శుక్రవారం హనుమాన్ టెంపుల్ ఆవరణలో టైలర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్, ప్రధాన కార్యదర్శి మంద తిరుమలరెడ్డి, గంప ఆంజనేయులు పాల్గొని మేరు కుల దైవం శంకర దాసమయ్య చిత్రపటానికి పూలమాలవేసి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ మేరు కులస్తులు ఉపాధి కోసం పనిముట్ల కోసం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.మంద తిరుమలరెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో వేసుకునే దుస్తులను అందంగా చిత్రీకరించడంలో మేరు కులస్తులది ప్రధాన పాత్ర అని అన్నారు. మేర సంఘం పట్టణ అధ్యక్షులు రాయబారపు వెంకన్న, గౌరవ అధ్యక్షులు రాయబారపు జనార్ధన్ లు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులు కార్పొరేటు షాపింగ్ మాల్ లు రావడం వల్ల చేతి పనిముట్లతో చేసే మా మేరకులం అంతరించి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు మిషన్ తో కుట్టే దుస్తులను వాడే సమయంలో చేతినిండా పని ఉండేది కానీ ప్రస్తుత కాలం కుట్టు మిషన్ పని లేకపోవడంతో మేరుకులస్తులు కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో మేరు సంఘం ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రవీందర, మందమర్రి పట్టణ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, గట్ల సారంగపాణి, కోశాధికారి సూర్యనారాయణ, కర్నె వెంకన్న, గంగాధర్, లక్ష్మణ్, రవి, సుజిత్, రాము, సూర్య ప్రకాష్, సత్యనారాయణ, శ్రీనివాస్, రజీనా, రాజు, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ప్రిన్సిపాల్ అప్పని లక్ష్మణ్







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 28 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట వాగేశ్వరి కళాశాల ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వేడుకను పురస్కరించుకుని స్థానిక ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వీడ్కోలు సమావేశ వేడుకను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్ మాట్లాడుతూ...విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని,ఇష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వాగేశ్వర కాలశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో,వివిధ హెూదాల్లో పనిచేస్తున్నారని,ఈ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని అప్పుడే ఈ ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పుప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి,వెన్నంపెల్లి మహేందర్,గాదాసు సాగర్, గడిగొప్పుల శ్రీనివాస్,గుజ్జేటి నరేశ్,చంద వెంకటరమణ,చిలుకూరి వంశీ, ఉపాధ్యాయబృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బ్యాలెట్ బాక్సులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సులకు యాక్సిడెంట్

**కరీంనగర్ప్రజాబలం ప్రతినిది ఫిబ్రవరి 28**తెలంగాణ రాష్ట్రంలో గురువారం (ఫిబ్రవరి 27) పట్టభద్ర, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే ఎన్నికల విధులు ముగించుకుని బ్యాలెట్ బాక్సులను అప్పగించేందుకు వెళ్తున్న 2 ఆర్టీసీ బస్సులకు అనుకోని రీతిలో ప్రమాదం జరిగింది. దీంతో బస్సులోని ఎన్నికల సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. అసలేం జరిగిందంటే..తెలంగాణలోని పలు జిల్లాల మాదిరిగానే గురువారం సాయంత్రం కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్,నిమాజామాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. బ్యాలెట్ బాక్సులను కరీంనగర్లో అప్పగించేందుకు నిర్మల్ జిల్లా ఎన్నికల సిబ్బంది రెండు ఆర్టీసీ బస్సుల్లో బయల్దేరారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిళికొండ వద్దకు చేరుకోగానే నిర్మల్–బాన్సువాడకు చెందిన బస్సులు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఎన్నికల సిబ్బంది ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తున్న 19 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులోని క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. బస్సు డ్రైవర్ మోయినోద్దీన్, పురుషోత్తం అనే అధికారి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో ఇద్దరు మినహా మిగతా అందరూ గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.కాగా తెలంగాణ రాష్ట్రంలో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ మార్చి 3న కరీంనగర్, నల్గొండ జిల్లా కేంద్రాల్లో జరగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపుకు మూడు రోజులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపుకు మరో 36 గంటల చొప్పున సమయం పట్టవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి (సీఈవో) సుదర్శన్రెడ్డి మీడియాకు వెల్లడించారు.

# కేరళ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో








**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల కేరళ హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా సైన్స్ ఎక్స్ పో ని నిర్వహించడం జరిగింది ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను కేరళ హైస్కూల్ డైరెక్టర్ బైరబోయిన సంపత్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం సంప్రదాయ బద్దంగా కాకుండా ఆధునిక ఆలోచనలను జోడించి విద్య ను అందించాలని తద్వారా వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నారు విద్య అనేది ఉపన్యాస పద్ధతిలో కాకుండా చేయడం ద్వారా నేర్చుకోవడం అనే విధానంలో అందించడం జరగాలని, ఇలాంటి సైన్స్ ఎక్స్ పో లు పిల్లలలో నేను చేయగలను, నేను సాధించగలను అనే భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను సందర్శించి వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న కేకే గ్రూప్ ఏజెంట్ రామ్ దాస్ ఘనంగా వీడ్కోలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 28:**మందమర్రి ఏరియాలోని కేకే వన్ గ్రూప్ ఏజెంట్గా పని చేస్తున్న రాందాస్ పదోన్నతి పై కార్పోరేట్ వంచన సందర్భంగా శుక్రవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి .దేవేందర్ మరియు ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి వెళ్లడం అనివార్యం అని అన్నారు. ఈ సందర్భంగా రాందాస్ మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, జనరల్ మేనేజర్ కార్యాలయం,అన్ని గనుల, డిపార్టెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

# కోడి పందేల నిర్వాహకులపై కేసు



సూర్యాపేట మద్దిరాల మండలం చందుపట్లలో ఓ రైతు వ్యవసాయ భూమిలో గ్రామానికి చెందిన సురేష్, మహేష్, ఊకళ్ల గ్రామానికి చెందిన లక్ష్మణ్, శ్రీను, పస్తాల గ్రామానికి చెందిన ఎల్లయ్య, నూతనకల్లుకి చెందిన సైదు వెంకట నాగరాజు కొన్నిరోజులుగా కోడి పందేలు నిర్వహిస్తున్నాడు. నాలుగు పందెం కోళ్లు, 16 కత్తులు, రెండు బైక్ లు, 5సెల్ఫోన్లు, ఆటోతో పాటు రూ. 4800 స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# కోరుట్లలో తల్వార్ తో యువకుడు వీరంగం

**ఇద్దరికి గాయాలు... జగిత్యాల ఆసుపత్రికి తరలింపు**

**మత్తులో హల్ చల్ చేసిన యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**జగిత్యాలప్రజాబలం ప్రతినిది** జగిత్యాల జిల్లా కోరుట్లలో యువకుడు తల్వార్ తో హల్ చల్ చేశాడు. కొత్త బస్టాండ్ వద్ద ఇద్దరు యువకులపై దాడి చేయగా ఇద్దరు గాయపడ్డారు. దుకాణానికి ఎదురుగా మరో వ్యక్తి తోపుడు బండి అడ్డం పెట్టి వ్యాపారం చేస్తున్నాడని దుకాణం యజమాని ప్రశ్నించడంతో ఇరువురి మధ్య గొడవ పెరిగి కత్తులతో దాడి వరకు వెళ్ళింది. ఒక్కసారిగా కత్తితో దాడి చేయడంతో అక్కడ ఉన్న ప్రజలు పరుగులు తీశారు. దాడిలో బార్బర్ షాప్ నిర్వాహకులు రేవంత్, సుమంత్ గాయపడ్డారు. ఇద్దరిని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. దాడిలో ఓ బైక్ దగ్ధమయ్యింది. తల్వార్ తో యువకుడు హల్ చల్ చేసిన విజువల్స్ సిసి కెమెరాలు రికార్డు అయ్యాయి. కత్తితో దాడికి పాల్పడిన రాజస్థాన్ కు చెందిన ఫానీపూరి బండి నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మత్తులో వీరంగం చేసినట్లు భావిస్తున్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి

### హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్
### వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ప్రొడక్షన్ పై సమీక్ష
### హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -28 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు.సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసుల పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జీఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఎ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

## అధికారులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.**.ముస్లిం సోదరులు ఉపవాసం ఉండే సమయాల్లో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మార్చి 2 నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని,

మసీదుల పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలి సూచించార. ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణ సముదాయాలను అదనపు సమయాల్లో తెరిచి ఉండే విధంగా అనుమతించడం జరుగుతుందన్నారు. ముస్లింల సహాయార్థం టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేస్తామని తెలిపారు.రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి,వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు,ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని,అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మసీదుల వద్ద ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా దుకాణాలను అదనపు సమయాల్లో తెరిచి ఉంచేందుకు అనుమతులు ఇస్తామన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్,జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ముస్లిం మత పెద్దలు, గ్రంధాలయ చైర్మన్ అర్జుమన్ అలీ.ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు -బి.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 28** :సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్ కార్మికులకు డిజిగ్నేషన్ మార్పు చేసి జనరల్ అసిస్టెంట్ గా జాబ్ డిస్క్రిప్షన్ నామెన్ క్లాచర్ గా సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతున్నారని అన్నారు. సింగరేణి పర్యటనలో గుర్తించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుల ఆదేశాల మేరకు జైసల్మార్ రాజస్థాన్ లో జరిగిన 2వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, ల దృష్టికి తీసుకెళ్లారు. కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ వెంటనే రద్దు చేస్తూ పరిశ్రమలలో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా "జనరల్ అసిస్టెంట్ గా"మారుస్తు ఒప్పందం జరిగిన అమలుపై జాప్యం చేస్తున్న కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కొత్త కాపు లక్ష్మారెడ్డి కోరిన వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తెలిపారని వారన్నారు. ఈ సమావేశంలో దునికైన రమేష్ గౌడ్, ఏరియా ఉపాధ్యక్షులు గుర్రం ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములకు సీళ్లు వేసిన కలెక్టర్



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి**కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల పరిశీలకులు బెన్వర్ మహేష్ దత్ ఎక్క, బుద్ధ ప్రకాష్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల బ్యాలెట్ బాక్సులు ఉంచిన స్ట్రాంగ్ రూమ్లకు శుక్రవారం తెల్లవారు జామున సీళ్లు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని. శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లా ల కు సంబందించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకరంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మార్చ్ 3 నుండి జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతంసజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా లెక్కింపు ఉంటుందని తెలిపారు. మార్చి 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు . జిల్లా యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వద్ద ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను తీసుకుందని, ప్రతీ రోజు ఎన్నికల అధికారులు వీటిని పర్యవేక్షస్తారని అన్నారు. అంబేద్కర్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్

## జిల్లా ఎస్పీ సిహెచ్. రూపేష్ ఐ.పి.యస్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్,ఒక ప్రకటనలో తెలియజేశారు,కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు,జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు, అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం

చాగలమర్రి మండలంలోని అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్.సి.వి. రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించి నేటికి 95 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ గారి చిత్ర పటానికి పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. పాఠశాలలోని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సతీష్ కుమార్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నాగలి నుండి హరిత విప్లవం వరకు , చక్రం నుండి విమానం వరకు , నిప్పు నుండి అణుబాంబు వరకు, నాటకాల నుండి 3డి సినిమా వరకు, ఉత్తరాలు మొదలుకుని అంతర్జాలం వరకు ప్రపంచం అత్యున్నత దిశగా నేడు అడుగులు వేస్తున్నది అని, అదే విధంగా సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ప్రగతి పదాన పురోగమిస్తూ మానవుడే నేడు మహనీయుడయ్యాడని దీనికి కారణం సైన్స్ అని ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ విలాసవంతమైన జీవన ప్రయాణం. సి వి రామన్ గారికి 1930 లో రామన్ ఎఫెక్ట్ కు గుర్తుగా నోబెల్ బహుమతి లభించింది. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేదీన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించడం జరిగింది.

# సింహ వాహనంపై యోగ నరసింహ స్వామి అలంకారంలో శ్రీనివాసుడు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం శ్రీనివాసుడు శ్రీ యోగ నరసింహ స్వామి అలంకారంలో సింహ వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

శ్రీ వేంకటేశ్వరస్వామి వారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహ వాహనాన్ని అధిరోహించారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహోధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమయింది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి విజయస్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనోత్సవం ద్వారా స్వామివారు నిరూపించారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి: పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ

**సిద్దిపేట అధికారులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.**



**సిద్ధిపేట్ ప్రజాబలం ప్రతినిధి** కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు.

మంజూర్ హుస్సేన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై, స్పెషల్ బ్రాంచ్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో వరకు 42 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.

యెల్లు కృష్ణారెడ్డి, ఏఆర్ ఎస్ఐ ఏఆర్ కానిస్టేబుల్,ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్ఐ అంచలంచలుగా పదవున్నతి పొందారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. ప్రస్తుతం సిఏఆర్ హెడ్ క్వార్టర్ సిద్దిపేటలో విధులు నిర్వహిస్తూ వరకు డిపార్ట్మెంట్లో 39 సంవత్సరాల సర్వేసు పూర్తి చేసినారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు, అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సిసి నితిన్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంటల్లో ముగ్గిరి ఆహుతి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 28 ఫిబ్రవరి 2025** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని పాషా కాలనీలో నివాసముంటున్న గృహ సముదాయం లోని గ్రౌండ్ ఫ్లోర్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు ఎగిసి మొదటి అంతస్తుకు చేరడంతో స్థానికులు కుడా రేస్కు టీమ్ ఎంతో శ్రమకోర్చి సహకారాన్ని అందించినా గాని సరియగు సమయానికి ఊపిరి పిల్చుకోలెక ఇద్దరు మహిళలు ఒక చిన్న పాప సజీవ దహణానికి గురియైనారని తెలియవచ్చింది.

## కళాకారుడు శేఖర్ గౌడ్ ను పరామర్శించిన డిపిఆర్ఓ ఏడుకొండలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా/తెలంగాణ సాంస్కృతిక సారథి సంగారెడ్డి జిల్లా కళాకారుడైన కొమ్ముల శేఖర్ గౌడ్ అనారోగ్యం తో సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని సారథి జిల్లా టీమ్ లీడర్ అయిదాల సునీల్ ద్వారా తెలుసుకుని వెంటనే పరామర్శించారు,శేఖర్ గౌడ్ అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. కళాకారులు విది నిర్వహణలో జాగ్రత్తగా ప్రయాణాలు చెయ్యాలని,తమ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితులను బట్టి ప్రభుత్వం ద్వారా కల్పించాల్సిన సహాయసహకారాలు అందిస్తామని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. పరామర్శించినవారిలో డిపిఆర్ఓ తో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అయిదాల సునీల్ ఉన్నారు.

## బావిలో పడిన జింకను కాపాడిన గ్రామస్థులు

నిర్మల్ జిల్లా కడెం మండలం చిట్యాల్ గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో జింక పడి బయట పడేందుకు తిప్పలు పడింది.. ఆ బావి నుంచి బయట పడేందుకు ప్రాణాలతో కొట్టుమిట్టులాడుతుండగా అటు మీదుగా వ్యవసాయ పనులకు వెళ్తున్న గ్రామస్తుల కంట పడింది.. గ్రామానికి చెందిన జైపాల్, అనంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి లు గమనించి అటవీ అధికారులకు సమాచారం అందించి జింకను బావిలో నుండి బయటకు తీశారు.. అనంతరం అటవీ అధికారులకు అప్పగించారు.అదుపులోకి తీసుకున్న వన్యప్రాణిని సమీప అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు కడెం ఎఫ్ఆర్ఓ గీతరాణి తెలిపారు. వన్యప్రాణిని కాపాడిన గ్రామస్తులను ఆమె అభినందించారు..

## కుబీర్ కస్తూర్భ గాంధీ బాలికల విద్యలయము కు తనిఖీ చేసిన కుబీర్ తాసిల్దార్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 28 నిర్మల్ జిల్లా కుబీర్ మండల్.కుబీర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి శుక్రవారం నాడు కుబీర్ తాసిల్దార్ ఎన్ వి ఎస్ రామచందర్ తనిఖీ చేశారు. వంటశాలలో వెళ్లి వండిన వంటలను పరిశీలించారు. వంట గదిని పరిశీలించారు. గదులను పరిశీలించారు. 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులతో తాసిల్దార్ భోజన వసతుల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు . నీటి సమస్య గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గరలో ఉన్నాయని మంచిగా చదివి వుంది శాతం ఉత్తీర్ణులు కావాలని. పాఠశాలలో సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. అనంతరము విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంచార్జ్ టీచరు తో తాసిల్దార్ మాట్లాడుతూ విద్యాలయంలో సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. తనిఖీ చేసినప్పుడు టీచర్లు ఏఎన్ఎం సిబ్బంది ఉన్నారు

## క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించిన భవాని పోలీ క్లినిక్ సీజ్

### మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ -మల్కాజ్గిరి ఫిబ్రవరి 28:** క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ఉల్లంఘనలపై చర్యల్లో భాగంగా, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి
డా. సీ. ఉమా గౌరి మరియు
డా. వినోద్, జిల్లా ప్రోగ్రాం అధికారి (క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం), రిసాలా బజార్, బొల్లారం వద్ద ఉన్న భవాని పోలీ క్లినిక్ను సీజ్ చేశారు.

ఈ క్లినిక్ అనేక సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ, నమోదును చేయించుకోక పోవడంతో,
ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందించడం గుర్తించబడింది.

అధికారిక తనిఖీ సందర్భంగా, నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్గా అవతారమెత్తి, శక్తివంతమైన యాంటీబయాటిక్స్ రాయడం, ఐ వి ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్యచర్యలు చేపడుతున్నట్టు బయటపడింది, ఇది ఆయన విద్యార్హతలకు, చట్టబద్ధమైన పరిధిలో లేదు.

భవాని క్లినిక్ అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులచే నడపబడుతుందనే ఫిర్యాదు ఆధారంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, క్లినిక్ సి ఇ ఎ చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఆలోపథిక్ మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్లు తేలింది. చట్టపరమైన పరిణామాలను బహిరంగంగానే అవగాహన ఉన్నప్పటికీ, నిర్వాహకులు ఇంకా అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధృవీకరించడంతో, భవాని క్లినిక్ను అధికారికంగా "సీజ్" చేశారు డా. సీ. ఉమా గౌరి

## కిషన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఒక తెలంగాణ బిడ్డగా తన వంతు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్రెడ్డిని కోరితే ఆయన బాధ్యతా రాహిత్యంగా తప్పించుకునేలా మాట్లాడుతున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా..? నేనా..? అంటూ వ్యాఖ్యానించారు. మతచిచ్చు పెట్టే బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు. పరమత సహనంతో మెలిగే తెలంగాణలో బీజేపీ ముఖ్యమంత్రి అనే మాటను ప్రజలు కలలో కూడా ఊహించలేరు. అవన్నీ పగటి కలలేనని అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ బిడ్డలుగా రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేయాలని కోరితే పెడర్థాలు తీస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద నిధులు లేవని... మమ్మల్ని అడిగి హామీలిచ్చారా..? అంటూ కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం.రాజకీయాల్లో ఒక పార్టీ మరో పార్టీతో చర్చించి హామీలిస్తాయా..? తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని భిక్ష అడగగడం లేదు. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు పొందడం మా హక్కు అని అడిగితే చులకనగా మాట్లాడుతారా..? ×రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిన కేంద్రం రాష్ట్రంపై వివక్ష చూపిస్తుంటే, మౌనం వహించిన కిషన్రెడ్డి బాధ్యతా రాహిత్యంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం దురదృష్టకరమని అన్నారు.

## అతివేగానికి నిండు ప్రాణం బలి.... వాటర్ ట్యాంకర్ ను ఢీకొని యువకుడి మృతి



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా/నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి అయ్యింది,ఎంతో భవిష్యత్తు కళ్ళముందు ఉన్న ప్రాణం ఖరీదు లేకుండా అవుతుంది, వివరాలలోకి వెళితే, సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలానికి చెందిన గొల్ల సాయి కార్తీక్,(18) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు,శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో గురునగర్ కాలని నుండి స్థానికి బస్టాండ్ వైపు వెళుండగా సదాశివపేట పురపాలక సంఘానికి చెందిన డివైడర్ మధ్యలో మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్రాక్టర్ ట్యాంకర్ ను వెనకాల నుండి బలంగా ఢీ కొనడంతో తీవ్ర గయాలపాలయ్యాడు,హుటాహుటిన 108 అంబులెన్స్ లో సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు, పెదన్నాన తుకారాం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com